జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :326 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 15 ఆగష్టు 2025



జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా ప్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY

వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

టారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.




2లో..

# ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ

తొలంగించిన 65లక్షల పేర్లనుప్రచురించండి

మరణించిన 22లక్షల మంది వివరాలు వెల్లడించండి

19వ తేదీలోపు వివరాలు ఇవ్వండి...

22 నాటికి మాకు ఇవ్వండి

బీహార్‌లో ఓట్ల తొలగింపు వ్యవహారంపై విచారణ

ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశం

ఓటర్ల జాబితాలో మరణించిన, వలసవెళ్లిన, ఇతర నియోజకవర్గాలకు తరలిన ఓటర్ల పేర్లను ఎందుకు వెల్లడించలేరని ఈసీని సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. ఆ పేర్లను ఎందుకు బహిర్గతం చేయకూడదని.. తద్వారా బాధితులు 30 రోజుల్లోపు పరిష్కార చర్యలు తీసుకోవచ్చు కదా అని తెలిపింది. పౌరుల హక్కులు రాజకీయ నేతలపై ఆధారపడి ఉండకూడదని భావిస్తున్నట్లు చెప్పింది. అయితే.. తొలగించిన వ్యక్తుల జాబితాను పార్టీలకు ఇచ్చినట్లు ఈసీ వెల్లడించింది. జిల్లా స్థాయిలో ఈ వివరాలను పంచుకునేందుకు సిద్ధమని తెలిపింది.

22 లక్షల మంది మరణించినట్లయితే, దానిని బూత్ స్థాయిలో ఎందుకు వెల్లడించలేదని, పౌరుల హక్కులు రాజకీయ పార్టీలపై ఆధారపడి ఉండాలని తాము కోరుకోవడం లేదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. 65 లక్షల మంది పేర్లను, వారిని తొలగించడానికి గల కారణాన్ని ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాల ని సూచించారు. ఆ విషయాన్ని గరిష్ట సర్క్యులేషన్ ఉన్న స్థానిక భాషా వార్తాపత్రికల ద్వారా, దూరదర్శన్, ఇతర ఛానెల్ల ద్వారా ప్రచారం కల్పించాలని సూచించింది.



## రాబోయే 24గంటలల్లో కోస్తాంధ్ర, యానాంలో ఆకస్మిక వరద ముప్పు

అమరావతి: అల్పపీడనం ప్రభావంతో ఏపీలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాబోయే 24 గంటల్లో రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఆకస్మిక వరద (ఫ్లాష్ ఫ్లడ్) ముప్పు పొంచి ఉందని భారత వాతావరణ విభాగం తెలిపింది. తూర్పుగోదావరి, గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరి, కేంద్ర పాలిత ప్రాంతం యానాంకు ఫ్లాష్ ఫ్లడ్ హెచ్చరికలు జారీ చేసింది. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.మరో వైపు బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం శుక్రవారం మరింత బలపడి అల్పపీడనంగా మారే అవకాశముందని విశాఖ వాతావరణకేంద్రం అధికారి జగన్నాథ్ కుమార్ తెలిపారు. పశ్చిమ మధ్య - వాయవ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం.. పశ్చిమ వాయవ్య దిశగా ఉత్తరాంధ్ర -ఒడిశా వైపు కదిలే అవకాశముందని పేర్కొన్నారు. దీని ప్రభావంతో రాగల వారం రోజుల పాటు కోస్తాంధ్రలో వర్షాలు పడే అవకాశముందని తెలిపారు. గురువారం శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి, విజయనగరం, నంద్యాల, పల్నాడు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్టు చెప్పారు. గడచిన 24 గంటల్లో ఏలూరులో 22, ముమ్మిడివరంలో 18, అమలాపురంలో 13 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. కళింగపట్నం, విశాఖ, కాకినాడ, మచిలీపట్నం పోర్టుల్లో ప్రమాద సూచికను ఏగురవేశారు.భారీ వర్షాల నేపథ్యంలో కృష్ణా నది పరివాహక, లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. పంట్లు, నాటు పడవలపై నదిలో ప్రయాణించవద్దని సూచించారు. వరద నీటిలో ఈతకు వెళ్లడం, చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద ఎగువ నుంచి వరదలతో అధికారులు అప్రమత్తమయ్యారు.




2లో..

## పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటిసిల గెలుపు

ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారన్న లోకేశ్

లతారెడ్డిని ఫోన్‌లో అభినందించిన నారా భువనేశ్వరి

ఏపీ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి సొంత గడ్డపై 30 ఏళ్ల తర్వాత టీడీపీ తన జెండా ఎగరవేసింది. దీంతో పార్టీ అగ్రనేతలతో సహా ప్రతి ఒక్కరూ.. సంబరాలు చేసుకుంటున్నారు. ప్రజలు ప్రజాస్వామ్యానికి మద్దతు తెలిపారని హర్షం వ్యక్తం చేస్తున్నారు.



2లో..

## ఎప్పటికైనా అఖండ భారత్ ఏర్పాటు తప్పదు

అనివార్య పరిస్థితుల్లో ఆనాడు దేశ విభజన

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ




## పులివెందుల,ఒంటిమిట్టలపై వైకాపా లంచ్ మోషన్

అమరావతి:వైఎస్సార్ కడప జిల్లాలోని పులివెందుల, ఒంటిమిట్టలో జడ్పీటీసీ ఉప ఎన్నికలకు సంబంధించి వైకాపా దాఖలు చేసిన లంచ్‌మోషన్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. పులివెందుల జడ్పీటీసీ పరిధిలోని 15 పోలింగ్ కేంద్రాల్లో, ఒంటిమిట్టలోని 30 పోలింగ్ కేంద్రాల్లో రీ పోలింగ్ నిర్వహించాలని వైకాపా పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రీ పోలింగ్ అంశంపై ఈసీ నిర్ణయం తీసుకుంటుందని, ఈసీ నిర్ణయాల్లో తాము జోక్యం చేసుకోలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలో వైకాపాకు ఘోర పరాభవం ఎదురైంది. పులివెందులలో తెదేపా అభ్యర్థి లతారెడ్డి 6,035 ఓట్ల మెజార్టీతో గెలిచారు. వైకాపా అభ్యర్థి హేమంత్‌రెడ్డి డిపాజిట్ కోల్పోయారు. వైకాపాకు 683 ఓట్లు- లభించాయి. స్వతంత్ర అభ్యర్థులు, కాంగ్రెస్‌కు 100 లోపు ఓట్లు- లభించాయి. ఈ స్థానానికి తెదేపా, వైకాపా, కాంగ్రెస్ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కలిపి 11 మంది పోటీ- పడ్డారు. పులివెందుల జడ్పీటీ-సీ ఉప ఎన్నికలో 74 శాతం ఓటింగ్ నమోదైంది. ఒంటిమిట్ట జడ్పీటీ-సీ ఎన్నికల్లో తెదేపా అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డి విజయం సాధించారు.



2లో..

## వర్షాలపై అప్రమత్తంగా ఉండండి

తక్షణ సహాయ చర్యలకు సింద్ధం కావాలి

సహాయక చర్యలకు జిల్లాకు కోటి విడుదల

రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి



2లో..

## ప్రజాస్వామ్యం గురించి మీరు మాట్లాడడమా?

మీరు అసెంబ్లీకి వస్తారా రారో చెప్పండి

మీవల్ల రెండుప్రశ్నలు వేస్ట్ అవుతున్నాయి

జగన్ తీరుపై మండిపడ్డ స్పీకర్ అయ్యన్న పాత్రుడు



2లో..

## నల్లగొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు

మైనర్ బాలికపై అత్యాచారం..

హత్య కేసులో ఉరిశిక్ష

మైనర్ బాలికపై అత్యాచారం చేయడంతో పాటు- హత్యకు పాల్పడిన కేసులో నిందితుడికి పోక్సో చట్టం కింద కోర్టు ఉరిశిక్ష విధించింది. 2013లో నిందితుడు మోహమ్మి ముకట్లిము, 12 ఏళ్ల బాలిక నల్గొండలోని ఇంట్లో ఒంటరిగా ఉండటం చూసి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం ఆమెను హత్య చేసి మృతదేహాన్ని కాలువలో పడేశాడు.

పోక్సో, హత్య కేసులో నిందుతుడికి ఉరిశిక్ష విధించింది. అంతేకాదు జరిమానాగా లక్షా పది వేల రూపాయలు కట్టాలని ఆదేశించింది. నిందుతుడికి ఉరిశిక్ష విధించిన నల్గొండ కోర్టుపై బాధిత కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం

# 30 ఏళ్ల తర్వాత చరిత్ర తిరగరాశాం



కష్టపడిన నేతలు, కార్యకర్తలకు అభినందనలు

జడ్పీటిసిల విజయంపై చంద్రబాబు హర్షం

అమరావతి: రెండు చోట్లా టీడీపీ ఘన విజయంపై సీఎం చంద్రబాబు స్పందించారు. కడప జిల్లా టీడీపీ నేతలంతా పులివెందుల విజయం పట్ల స్పందించాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిగాయని పేర్కొన్నారు. 30 ఏళ్ల తర్వాత చరిత్ర తిరగరాశామని ఆయన ఉద్ఘాటించారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిగాయి కాబట్టి.. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలకు 11 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అలాగే ఒంటిమిట్ట గెలుపుపైనా హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎన్నికల్లో కష్టపడి టీడీపీకి ఘన విజయాన్ని సాధించిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి ఘన విజయం సాధించారు. 6,735 ఓట్ల మెజారిటీతో టీడీపీ అభ్యర్థి లతారెడ్డి గెలిచారు. ఈ ఘన విజయంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో టీ-డీపీ అభ్యర్థి ఘన విజయంపై మంత్రులతో మాట్లాడారు. కడప జిల్లాలోని టీడీపీ నేతలంతా పులివెందుల విజయం పట్ల స్పందించాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పులివెందుల కౌంటింగ్‌లో 30 ఏళ్ల తర్వాత ఓటు- వేశామని ఓటర్లు స్లిప్ పెట్టారని .. అంటే అక్కడ పరిస్థితులు ఎలా ఉన్నాయనేది ప్రజలు గమనించాలని సూచించారు. టీడీపీ నేతలు పులివెందుల విజయంపై ప్రజలను చైతన్యం చేసే విధంగా మాట్లాడాలని మార్గ నిర్దేశం చేశారు. పులివెందులలో జగన్ రెడ్డి అరాచకాల నుంచి ప్రజలు ఇప్పుడిప్పుడే బయట పడుతున్నారని నొక్కిచెప్పారు. 30 ఏళ్ల తర్వాత పులివెందుల ప్రజలు ఓటు వేశారనేది ఏపీలో ప్రజలకు తెలియచేయాలని సీఎం చంద్రబాబు చెప్పారు. ఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా జరిగాయని కూడా చెప్పాలని మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశంచేశారు.


ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసిల గెలుపు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలకు తెరపడింది. రెండు స్థానాలను భారీ మెజార్టీతో టీడీపీ కైవసం చేసుకుంది. ఏపీ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి సొంత గడ్డపై 30 ఏళ్ల తర్వాత టీడీపీ తన జెండా ఎగరవేసింది. దీంతో పార్టీ అగ్రనేతలతో సహా ప్రతి ఒక్కరూ.. సంబరాలు చేసుకుంటున్నారు. ప్రజలు ప్రజాస్వామ్యానికి మద్దతు తెలిపారని హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ ఘన విజయంపై ఏపీ ఐటీ–, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. పులివెందుల, ఒంటిమిట్ట ప్రజలు వెనుకబడిన తనాన్ని వదిలి అభివృద్ధిని కోరుకున్నారని తెలిపారు. గడచిన 30 ఏళ్లలో తొలిసారి పులివెందులలో నిజమైన ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగాయని పేర్కొన్నారు. అక్కడి ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు– హక్కును వినియోగించుకునే అవకాశం లభించిందని చెప్పారు. ఎన్నికల్లో గెలుపొందిన లతా రెడ్డి, కృష్ణారెడ్డికి అభినందనలు తెలిపారు. టీడీపీ అభ్యర్థులను గెలిపించిన స్థానిక ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలను మంత్రి లోకేశ్ తెలియజేశారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో గెలిచిన లతా రెడ్డికి సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఫోన్ చేశారు. ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచినందుకు లతారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎన్నికల నిర్వాహణ, ఫలితాలపై ఆరా తీశారు. ఈ విజయం ప్రజాస్వామ్యానికి లభించిన గెలుపని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు కూటమి పట్ల ఉంచిన నమ్మకానికి ఇది నిదర్శనమని హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ కోసం కష్టపడిన ప్రతి నాయకుడికి, కార్యకర్తలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. మహిళలు రాజకీయాల్లో రాణించాలని పేర్కొన్నారు. ప్రజలతో కలిసి పనిచేస్తూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని భువనేశ్వరి దిశానిర్దేశర చేశారు.

## ఎప్పటికైనా అఖండ భారత్ ఏర్పాటు తప్పదు



నాగపూర్:అనివార్య పరిస్థితుల్లో ఆనాడు దేశ విభజన జరిగిందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. భారత్–పాకిస్థాన్‌లు విభజనను గుర్తుచేసుకుంటే.. అనివార్య పరిస్థితుల్లోనే నాడు దేశ విభజన జరిగిందని గుర్తించాలని అన్నారు. ఏదో ఒకరోజు మళ్లీ అఖండ దేశంగా భారత్ మారుతుందని గడ్కరీ పేర్కొన్నారు. భారత్‌ను సూపర్ పవర్, విశ్వగురువుగా మార్చాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో మనం బలంగా ఉంటేనే ప్రపంచం భారత్ మాట వింటుందన్నారు. నాగ్‌పుర్‌లో రాష్ట్ర నిర్మాణ్ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. అప్పట్లో భిన్నత్వంలో ఏకత్వం భావనతో భారత్ దూసుకెళ్తోందన్న ఆయన.. సాయుధ బలగాల పనితీరుపై ప్రశంసలు కురిపించారు. భారత్‌ను 5 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆత్మనిర్భరత సాధించడంతోపాటు– విశ్వగురువుగా భారత్ మార్చేందుకు కృషి చేయాలని గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో భారత్ బలంగా ఉంటేనే ప్రపంచం మన మాట వింటుందన్నారు. ఆర్థికంగా, రక్షణ, సైన్స్ అండ్ –టె–క్నాలజీ, వ్యవసాయ, వాణిజ్య రంగాల్లో అగ్రగామిగా ఉండటంతోపాటు– ప్రతి పౌరుడు దేశభక్తితో ఉన్నప్పుడే 'విశ్వగురువు'గా మారుతుందన్నారు.


## వర్షాలపై అప్రమత్తంగా ఉండండి



హైదరాబాద్: వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో భారీ వర్షాలు, సహాయక చర్యలపై ఆయన కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో సీఎస్ రామకృష్ణారావు పాల్గొన్నారు.

ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల చేస్తున్నట్లు– తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బందిని వెనక్కి పిలిపించాలని కోరారు. వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. వచ్చే 3 రోజుల్లో భారీ వర్షాల దృష్ట్యా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వివిధ జిల్లాల్లోని పరిస్థితి గురించి కలెక్టర్లను మంత్రి పొంగులేటి అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాల్లో చేపట్టాల్సిన రక్షణ చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్‌ఎంసీలో మున్సిపల్, ట్రాఫిక్ విభాగాలు, మెట్రో వాటర్ బోర్డు సమన్వయంతో పని చేయాలన్నారు.మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు వాతావరణ శాఖ అధికారులు రెడ్ జోన్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపారు. నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. మిగతా అన్ని జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉంది.. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు.

# ప్రజాస్వామ్యం గురించి మీరు మాట్లాడడమా?



అమరావతి: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అసెంబ్లీకి వస్తారా..? రారా అన్నది స్పష్టత ఇవ్వాలని ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. ప్రజాస్వామ్యం గురించి ఇప్పుడు మాట్లాడుతున్న మాజీ ముఖ్యమంత్రి.. ముందు ఆ పార్టీ సభ్యులు అసెంబ్లీకి ఎందుకు రావడం లేదో చెప్పాలని ఆయన నిలదీశారు. ప్రజాస్వామ్య దేవాలయంకు ఆయన ఇచ్చే గౌరవం ఇదేనా? ఆ సభ్యులు ఇచ్చే గౌరవం ఇంతేనా? అని అయ్యన్న ఫైర్ అయ్యారు. వచ్చేనెల 17, 18 నుండి అసెంబ్లీ సమావేశాల జరగవచ్చు అని స్పీకర్ అన్నారు. భారత దేశంలో ఏ పౌరుడు అయినా ప్రజాస్వామ్యం గురించి మాట్లాడితే బావుంటుంది.. కానీ, మాజీ ముఖ్యమంత్రి జగన్ మాట్లాడితే చాలా అసహ్యంగా ఉంటుందని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో ఎన్ని అరాచకాలు జరిగాయి.. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రభుత్వం చేస్తుందని మాజీ సీఎం ఎలా అంటారు అని నిలదీశారు? ఆ రోజు అక్కడ ఒక్క నామినేషన్ వేయలేదు.. టీవీలో చూశాను సీఎంపై అలా మాట్లాడడం ఏంటి? నీకు మెంటల్ వచ్చిందా..? ఇది పద్ధతి కాదు అని హితవుచెప్పారు.. అసలు నీ పార్టీ ఎజెండా ఏంటి..? నీ ఆలోచన ఏంటి? అని ప్రశ్నించారు.. గొప్ప నాయకులే ఓడిపోతారు, గెలుస్తారు.. ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ లాంటి నేతలే ఓడిపోయారు.. కానీ, పులివెందులలో ఎప్పుడైనా ఇన్ని నామినేషన్లు వేశారా? అని ప్రశ్నించారు. అంతేకాదు, ఇప్పుడు 11 నామినేషన్లు పడ్డాయని గుర్తుచేశారు. ప్రతి రోజు అసెంబ్లీలో మీ సభ్యుల కోసం 2 ప్రశ్నలు వస్తాయి.. 10 ప్రశ్నల్లో 2 ప్రశ్నలు మీ సభ్యులకు సంఖ్యాపరంగా కేటాయిస్తాం.. అయితే, వైసీపీ ఎమ్మెల్యేలు మాట్లాడుతున్నారు.. కానీ, ప్రశ్నించడానికి అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ మూలంగా రెండు ప్రశ్నలు వేస్ట్ అవుతున్నాయి.. ఆ రెండు ప్రశ్నలు మీరు రాకపోతే చెప్పండి.. ఆ ప్రశ్నలు మరో పార్టీకి కేటాయిస్తాం అన్నారు. సభ్యులు అందరూ అసెంబ్లీకి రావాలి అని కోరుతున్నా.. మీరు వస్తారా... రారా నాకు క్లారిటీ– ఇవ్వండి.. వీటిపై నేను నిర్ణయం తీసుకోవాలి.. మీ వల్ల ప్రశ్నలు మురిగిపోతున్నాయి అని ఫైర్ అయ్యారు స్పీకర్..

అసెంబ్లీలో చాలా కీలకం ప్రింటింగ్ ప్రెస్.. నేను స్పీకర్ గా వచ్చాక ప్రింటింగ్ ప్రెస్ అన్ని తుప్పు పట్టి ఉన్నాయి. ప్రభుత్వం

ఫైనాన్స్ వాళ్లతో మాట్లాడి కొత్త మెషిన్ లు తెచ్చాం.. నూతనంగా వున్న టెక్నాలజీ ఉన్న మెషీన్ తీసుకున్నాం.. నిముషాల్లో కొన్ని వేల పేపర్ లు ప్రింట్ చేసే మెషీన్ ఇది.. ఆటోమేటిక్ మెషీన్ పనిచేస్తుంది. తక్కువ స్థలం లో మెషిన్ పెట్టుకోవచ్చు. దీనితో పాటు– కర్నూలులో ఒకటి.. విజయవాడ లో ఒకటి.. ప్రభుత్వ ముద్రణ చేసే ప్రెస్ లు ఉన్నాయి.. అవి తప్పుపట్టు ఉన్నాయి. వాటిని కూడా రెనోవేట్ చేస్తాం అని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. గత ప్రభుత్వంలో 5 ఏళ్లలో కేవలం 75 రోజులు పనిదినాలు మాత్రమే నడిచాయి.. భారతదేశంలో ప్రతి అసెంబ్లీ తక్కువలో తక్కువ 60 రోజులు జరగాలి అని పాట్నాలో తీర్మానించాం.. కొత్త ప్రభుత్వంలో ఇప్పటికీ 31 రోజులు సమావేశాలు జరిగాయని తెలిపారు. పులివెందులలో ఓడారని జగన్ ఇష్టారీతిన మాట్లాడుతున్నారని స్పీకర్ అయ్యన్న పాత్రుడు అన్నారు. జగన్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతుంటే అసహ్యం వేస్తోందన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో అరాచకాలు చేశారని ఆరోపించారు. నామినేషన్లు కూడా వేయనీయకుండా పాలించారని చెప్పారు. పులివెందుల ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత జగన్‌కు ఎక్కడిది?

ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ వ్యాఖ్యలు బాధాకరం.

ప్రజాస్వామ్యవాదులంతా ఆ వ్యాఖ్యలను ఖండించాలి. సెప్టెంబర్ 17 లేదా 18 నుంచి అసెంబ్లీ సమావేశాలు ఉంటాయి.

జగన్, వైకాపా నేతలు ఇకనైనా అసెంబ్లీకి రావాలి. సమస్యలు అడగాల్సిన బాధ్యత ఆ పార్టీ ఎమ్మెల్యేలకు ఉంది. వచ్చే అసెంబ్లీ సమావేశాలకు వస్తారో? రారో ముందే స్పష్టత ఇవ్వాలి. వైకాపా అసెంబ్లీకి రాకుండా ప్రశ్నలు ఎందుకు వేస్తోంది? ప్రశ్నలు అడిగి సభకు రాకుండా సమయాన్ని వృథా చేస్తోంది. అసెంబ్లీకి రాకుండా ప్రశ్నోత్తరాలకు ప్రశ్నలు పంపుతామంటే కుదరదు. వస్తామంటే వైకాపాకు 2 ప్రశ్నలు కేటాయిస్తాం. రాకపోతే ఆ 2 ప్రశ్నలు ఇతర పార్టీలకు ఇచ్చేస్తామని అయ్యన్నపాత్రుడు తెలిపారు.

# నల్లగొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు



నల్గొండ:నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. మైనర్ బాలికపై అత్యాచారం చేసి, ఆపై హత్య చేసిన నిందుతుడికి ఉరిశిక్ష విధిస్తూ సంచలన తీర్పు ఇచ్చింది. పోక్సో, హత్య కేసులో నిందుతుడికి ఉరిశిక్ష విధించింది. అంతేకాదు జరిమానాగా లక్షా పది వేల రూపాయలు కట్టాలని ఆదేశించింది. నిందుతుడికి ఉరిశిక్ష విధించిన నల్గొండ కోర్టుపై బాధిత కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ కూతురికి ఇన్నాళ్లకు న్యాయం జరిగిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

2013లో మొహమ్మ ముక్రమ్ అనే వ్యక్తి 12 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారం చేశాడు. బాలిక ఇంట్లో ఒంటరిగా ఉండటం చూసి అత్యాచారం చేశాడు. అనంతరం మైనర్ బాలికను హత్య చేశాడు. హత్య అనంతరం మృతదేహాన్ని నాలాలో పడేశాడు. మూడు రోజుల తర్వాత పోలీసులు బాలిక మృతదేహాన్ని గుర్తించారు. నిందితుడిపై నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. 2015లో ఛార్జ్ షీట్ దాఖలు అయింది. గత 10 ఏళ్లుగా జిల్లా కోర్టులో వాదనలు జరిగాయి. పోక్సో, హత్య నేరం కేసులో తాజాగా నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. పోక్సో కోర్టు ఇన్‌ఛార్జి న్యాయమూర్తి రోజా రమణి తీర్పు వెలువరించారు. మైనర్ బాలికపై అత్యాచారం చేయడంతో పాటు– హత్యకు పాల్పడిన కేసులో నిందితుడికి పోక్సో చట్టం కింద కోర్టు ఉరిశిక్ష విధించింది. 2013లో నిందితుడు మోహమ్మ ముకట్టము, 12 ఏళ్ల బాలిక నల్గొండలోని ఇంట్లో ఒంటరిగా ఉండటం చూసి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం ఆమెను హత్య చేసి మృతదేహాన్ని కాలువలో పడేశాడు. దీనిపై వన్‌టౌన్ పోలీసులు నిందితుడిపై పోక్సో చట్టం, హత్యా నేరం కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై గత 10 ఏళ్లుగా జిల్లా కోర్టులో వాదనలు జరగగా, నేడు పోక్సో కోర్టు ఇన్‌ఛార్జి న్యాయమూర్తి రోజా రమణి తుదితీర్పు వెలువరించారు.

# ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ



న్యూఢిల్లీ:ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ తగిలింది. బీహార్ ఓటర్ జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది పేర్లను ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాలని, వారి పేర్లను తొలగించడానికి గల కారణాలను కూడా అప్‌లోడ్ చేయాలని సూచించింది. ప్రతి ఓటరు దానిని యాక్సెస్ చేయగలిగేలా ఈ జాబితాను ప్రచారం చేయాలని సూచించింది. అయితే.. ఆ 65 లక్షల మంది వివరాలను ఈ నెల 19లోపు బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ నెల 22 నాటికి సంబంధిత నివేదికను తమముందు ఉంచాలని సూచించింది. మరో రెండు నెలల్లో ఎన్నికలు జరగనున్న బీహార్‌లో ఓటర్ జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను జస్టిస్ సూర్యకాంత్ విచారించారు. జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మందిలో 22 లక్షల మంది మరణించారని ఎన్నికల సంఘం కోర్టుకు తెలిపింది. 22 లక్షల మంది మరణించినట్లయితే, దానిని బూత్ స్థాయిలో ఎందుకు వెల్లడించలేదని, పౌరుల హక్కులు రాజకీయ పార్టీలపై ఆధారపడి ఉండాలని తాము కోరుకోవడం లేదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. 65 లక్షల మంది పేర్లను, వారిని తొలగించడానికి గల కారణాన్ని ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాల ని సూచించారు. ఆ విషయాన్ని గరిష్ట సర్క్యులేషన్ ఉన్న స్థానిక భాషా వార్తాపత్రికల ద్వారా, దూరదర్శన్, ఇతర ఛానెళ్ల ద్వారా ప్రచారం కల్పించాలని సూచించింది. జిల్లా ఎన్నికల అధికారికి సోషల్ మీడియా హ్యాండిల్ ఉంటే, అక్కడ కూడా నోటీసును ప్రదర్శించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఆ జాబితాలో పేరు ఉన్న వ్యక్తులు తమ పేరును ఎందుకు తొలగించకూడదో పేర్కొంటూ తమ ఆధారాలను జిరాక్స్ కాపీలతో సహా సమర్పించుకోవడానికి అవకాశాలు కల్పించాలని పేర్కొంది. ఓటర్ జాబితా నుంచి తొలగించిన పేర్లను అన్ని పంచాయతీ భవనాలు, బ్లాక్ డెవలప్‌మెంట్, పంచాయతీ కార్యాలయాల నోటీసుబోర్డుపై కూడా ప్రదర్శించాలని, తద్వారా ప్రజలు జాబితాను మాన్యువల్‌గా యాక్సెస్ చేసుకునే వీలుంటుందని తెలిపింది. బిహార్‌లో ఇటీవల నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో 65 లక్షల మంది పేర్లను తొలగించిన విషయం తెలిసిందే. అదేవిధంగా.. ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతైనవారు ఆధార్ కార్డు సమర్పించవచ్చని తెలిపింది. బిహార్‌లో ఎస్ఐఆర్ పక్రియను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టులో గురువారం విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం తన వాదనలు వినిపిస్తూ.. ఓటర్ల జాబితా సవరణ వంటి నిర్ణయాలు తీసుకునేందుకు ఈసీకి అధికారాలు ఉన్నాయి. రాజకీయ వాతావరణంలో పనిచేస్తున్న నేపథ్యంలో.. వివాదాస్పదం కాని నిర్ణయమంటూ ఏదీ లేదు. పార్టీల పోరు మధ్యలో చిక్కుకున్నాం. గెలిస్తే ఈవీఎంలు మంచివని, ఓడిపోతే చెడ్డవని ప్రచారం చేస్తున్నారని పేర్కొంది. ఓటర్ల జాబితాలో మరణించిన, వలసవెళ్లిన, ఇతర నియోజకవర్గాలకు తరలిన ఓటర్ల పేర్లను ఎందుకు వెల్లడించలేరని ఈసీని సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. ఆ పేర్లను ఎందుకు బహిర్గతం చేయకూడదని.. తద్వారా బాధితులు 30 రోజుల్లోపు పరిష్కార చర్యలు తీసుకోవచ్చు కదా అని తెలిపింది. పౌరుల హక్కులు రాజకీయ నేతలపై ఆధారపడి ఉండకూడదని భావిస్తున్నట్లు చెప్పింది. అయితే.. తొలగించిన వ్యక్తుల జాబితాను పార్టీలకు ఇచ్చినట్లు– ఈసీ వెల్లడించింది. జిల్లా స్థాయిలో ఈ వివరాలను పంచుకునేందుకు సిద్ధమని తెలిపింది. ఈ క్రమంలోనే ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల వివరాలను ఆగస్టు 19 నాటికి బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. తొలగింపునకు కారణాలు సహా ప్రచురించి.. జిల్లా రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంచాలని తెలిపింది.

# పోలీస్‌లకు డిగ్రీ కనీస విద్యార్హత

### డిగ్రీ పూర్తిచేయలేని వారికోసం అవకాశం

### ఓపెన్ వర్సిటీతో తెలంగాణ పోలీస్ శాఖ ఒప్పందం

హైదరాబాద్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ–, తెలంగాణ పోలీసుశాఖ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దూరవిద్య విధానంలో కానిస్టేబుళ్లు డిగ్రీ చదివేందుకు వీలుగా యూనివర్సిటీ–, పోలీసు అధికారులు ఎంఓయూ చేసుకున్నారు. ఈ మేరకు ఒప్పంద పత్రాలను డీజీపీ జితేందర్, వర్సిటీ– ఉన్నతాధికారులు మార్చుకున్నారు. డిగ్రీ పూర్తికాని కానిస్టేబుళ్లు, ఏఎస్సైలకు దూరవిద్య విధానం అమలు చేయనున్నారు. కానిస్టేబుళ్లకు కోర్సు మెటీ–రియల్, స్టడీ సెంటర్ యాక్సెస్ ఇస్తామని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధికారులు తెలిపారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణా పోలీస్ డిపోర్ట్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తున్న వారందరికీ గ్రాడ్యుయేషన్ ఉండాలని నిర్ణయించామని డీజీపీ జితేందర్ తెలిపారు. అందులోభాగంగా గురువారం హైదరాబాద్‌లో తెలంగాణా పోలీస్, బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీల మధ్య ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ మాట్లాడుతూ.. పోలీస్ డిపోర్ట్‌మెంట్‌లో 10వ తరగతి, ఇంటర్ చదివి గతంలో ఈ పోలీస్ శాఖలో చేరారని గుర్తు చేశారు. అయితే వారికి గ్రాడ్యుయేషన్ కల్పించాలని పోలీస్ శాఖ నిర్ణయం తీసుకుందన్నారు. వాని గ్రాడ్యుయేషన్ చేయించాలనే ఉద్దేశంతో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చు కున్నామని వివరించారు. డిపార్ట్‌మెంట్‌లో దాదాపు కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్స్.. 30 వేల మంది గ్రాడ్యుయేషన్ పూర్తి చేయని వారు ఉన్నట్లు తాము గుర్తించామని పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో అందరూ గ్రాడ్యుయేషన్ చేసిన వారిగా ఉండాలని తమ సంకల్పమని ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ స్పష్టం చేశారు. ఇక అంబేద్కర్ యూనివర్సిటీ– వీసీ గంటా చక్రపాణి మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల పోలీస్ శాఖలకంటే.. మనం అన్ని రకాలుగా ఉత్తమ స్థానంలో ఉన్నామన్నారు. డీజీపీ జితేంద్రకి వచ్చిన అలోచనే ఇప్పుడు కార్యరూపం దాల్చిందని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో ప్రస్తుతం వివిధ విభాగాల్లో, పలు పోస్టుల్లో పని చేస్తున్న వారిలో కొందరికి డిగ్రీ అర్హత లేదని తెలిపారు. పలు కారణాలతో డిగ్రీ చేయకపోవడం లేదా డిగ్రీ మధ్యలోనే ఆపేసిన వాళ్లు సైతం ఉన్నారని వివరించారు.




అలాంటి వారికి మా యూనివర్సిటీ– ద్వారా ఓపెన్ డిగ్రీ చేసే అవకాశం కల్పిస్తున్నామన్నారు. అంతే కాకుండా.. వీళ్లకు అదనంగా పోలీసింగ్‌కి కావాల్సిన శిక్షణ సైతం అందిస్తామని తెలిపారు. ఒక వైపు విధులు నిర్వహిస్తూనే.. మరోవైపు చదువుకునే వెసులుబాటు– కల్పించనున్నామని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని ట్రైనింగ్ సెంటర్లను తాము ఈ అభ్యర్థుల కోసం వినియోగించుకోనున్నామని వీసీ ఘంటా చక్రపాణి చెప్పారు.

## యూపిలో మాఫియ ఆగడాలకుచెక్

**లక్నో:** యూపీలో మాఫియా ఆగడాలపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉక్కుపాదం మోపుతున్నారని సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యే పూజా పాల్ అభినందించారు. అయితే

ఆమె ప్రశంసలపై ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ..ఆమెను పార్టీ నుంచి బహిష్కరించారు. ఇక వివరాల్లోకి వెళితే...తన భర్త బీఎస్పీ మాజీ ఎమ్మెల్యే రాజు పాల్ హత్య కేసులో నిందితుడిగా ఉన్న అతీక్ అహ్మద్‌ను సమాధి చేసిన యోగి ప్రభుత్వం, తనతోపాటు– అనేక మంది మహిళా బాధితులకు న్యాయం చేసిందని పూజాపాల్ అన్నారు. అసెంబ్లీలో విజన్ డాక్యుమెంట్ 2047పై 24 గంటల పాటు– సాగిన సుదీర్ఘ చర్చలో పాల్గొన్న ఆమె.. నేరాల అదుపు కోసం తీసుకుంటున్న చర్యలపై రాష్ట్రం మొత్తం ముఖ్యమంత్రివైపే చూస్తోందన్నారు. నా భర్తను చంపింది ఎవరో అందరికీ తెలుసు. అతీక్ అహ్మద్ వంటి నేరగాళ్లపై అందరూ మౌనంగా ఉన్నప్పుడు అతడికి వ్యతిరేకంగా నా గళాన్ని వినిపించా. ఆ పోరాటంలో అలసిపోతున్న సమయంలో సీఎం యోగి నాకు న్యాయం చేశారు. నా వేదన విని న్యాయం చేసిన సీఎంకు కృతజ్ఞతలు. అతీక్ వంటి నేరగాళ్లపై తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం. రాష్ట్రం మొత్తం నేడు ముఖ్యమంత్రిపై పూర్తి విశ్వాసంతో ఉందని పూజా పాల్ పేర్కొన్నారు. యూపీలో 2005లో బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే రాజు పాల్ హత్యకు గురికావడం అప్పట్లో సంచలనం రేపింది. పూజా పాల్‌ను వివాహం చేసుకున్న 10 రోజులకే ఆయన హత్యకు గురయ్యారు. నాటి ఉప ఎన్నికల్లో రాజుపాల్ చేతిలో ఓటమి పాలైన అష్రాఫ్ అహ్మద్ సోదరుడు అతీక్ సాయంతో ఈ దారుణానికి పాల్పడినట్లు– ఆరోపణలు వచ్చాయి. గ్యాంగ్‌స్టర్ నుంచి రాజకీయ నేతగా ఎదిగిన అతీక్ అహ్మద్ గతంలో ఎమ్మెల్యేగా, ఎంపీగానూ పనిచేశాడు. అతీక్‌పై దాదాపు 100 క్రిమినల్ కేసులున్నాయి. ఆ తర్వాత వేర్వేరు కేసుల్లో అతీక్, అష్రాఫ్‌లు దోషులుగా తేలారు. 2023 ఏప్రిల్‌లో ఓ కేసు విచారణ సందర్భంగా వైద్య పరీక్షల కోసం తరలిస్తున్న సమయంలో జర్నలిస్టుల్లా వచ్చిన ముగ్గురు వ్యక్తులు అతీక్, అష్రాఫ్‌లను తుపాకులతో కాల్చి చంపారు. అంతకు కొన్ని గంటల ముందే అతీక్ కుమారుడు అసద్ కూడా పోలీసు ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. అయితే మాఫియా ఆగడాలపై ఉక్కుపాదం మోపుతున్నారంటూ సీఎం యోగి ఆదిత్యనాథ్‌పై ఎస్పీ ఎమ్మెల్యే పూజా పాల్ ప్రశంసలు కురిపించిన వ్యవహారం కాస్త స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఈ క్రమంలోనే గంటల వ్యవధిలోనే ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఆమెపై చర్యలకు ఉపక్రమించారు.



# BC హాస్టల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎంపీ మల్లు రవి .

**ఉదయం న్యూస్ వనపర్తి.**

నేడు నాగర్ కర్నూల్ పార్లమెంట్‌లి కల్వకుర్తి నియోజకవర్గం ఆమన్ గల్ మండల కేంద్రంలో %BC% హాస్టల్ నిర్మాణానికి కలవలిసిన నిధులను అరబిందో పార్మా కంపెనీ నుండి %CSR% నిధులను టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ప్రత్యేక చొరవతో %CSR% నిధుల ద్వారా 4కోట్ల నిధులను మంజూరు చేయించి నేడు %BC% హాస్టల్ నిర్మాణానికి భూమి పూజ చేసిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి కల్వకుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి ఈ సందర్బంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యావ్యవస్తాను గాలికి వదిలేశారు. కానీ ప్రజాప్రభుత్వంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో విద్య వ్యవస్థ బలోపేతం చేస్తేనే రాష్ట్రము దేశాము అభివృద్ధి చెందుతుందనే, ఉద్దేశ్యంతో 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ ల నిర్మాణానికి కంకణం కట్టుకొని ముందుకు సాగుతున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ ,అరబిందో పార్మా కంపెనీ చైర్మన్ సదానంద్ రెడ్డి , పొల్యూషన్ బోర్డు మెంబెర్ బాలాజీ సింగ్ ,%BC% అధికారులు కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రస్తుత ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పులివెందుల విజేత లతారెడ్డికి ఫోన్ చేసి అభినందించిన నారా భువనేశ్వరి



**పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ విక్టరీ**

**ఘనవిజయం సాధించిన బీటెక్ రవి అర్థాంగి లతారెడ్డి**

**పులివెందులలో గెలిస్తే జోష్ ఎక్కువ కదా అంటూ భువనేశ్వరి స్పందన**

**మనం అందరం ఒకే కుటుంబం అంటూ వ్యాఖ్యలు**

**కడప బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

పులివెందుల జడ్పీటీసీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో బీటెక్ రవి అర్ధాంగి మారెడ్డి లతారెడ్డి తిరుగులేని విజయం సాధించడం పట్ల టీడీపీలో ఉత్సాహం ఉవ్వెత్తున ఎగసిపడుతోంది. ఇది కేవలం జడ్పీటీసీ ఉప ఎన్నికే అయినప్పటికీ, పరిస్థితుల నేపథ్యంలో ఎంతో ప్రాధాన్యత ఏర్పడగా... లతారెడ్డి ఘనవిజయంతో టీడీపీ అధినాయకత్వం సైతం సంతోషంలో మునిగితేలుతోంది. ఈ నేపథ్యంలో, ఏపీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి తాజాగా పులివెందుల విజేత మారెడ్డి లతారెడ్డికి స్వయంగా ఫోన్ చేసి అబినందనలు తెలిపారు. “లత గారూ.. మీరు సాధించిన విజయం పట్ల మేమెంతో హ్యాపీగా ఉన్నాం” అని అన్నారు. అందుకు లతారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. “థాంక్యూ అమ్మా... నా విజయానికి మీరు కూడా కారణం అమ్మా... అందరూ కలిసికట్టుగా కృషి చేశారమ్మా...” అంటూ వినమ్రంగా బదులిచ్చారు. అందుకు నారా భువనేశ్వరి స్పందిస్తూ... “అవును, ఈ విజయం అందరిదీ... ప్రతి ఒక్కరిదీ... అయినా పులివెందులలో గెలుపు అంటే ఇంకొంచెం జోష్ ఎక్కువ కదా! మీకు మరొక్కసారి శుభాభినందనలు... మనందరం ఒకే కుటుంబం” అని అన్నారు. “మీరు ఫోన్ చేసినందుకు చాలా సంతోషంగా ఉందమ్మా... జై తెలుగుదేశం” అంటూ లతారెడ్డి బదులిచ్చారు.

# పులివెందులలో టిడిపి విజయోత్సవం

**కడప ఉదయం ప్రతినిధి (బ్రహ్మం గారి మఠం)**



పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నికలో ఘన విజయం సాధించిన మారెడ్డి లతా రెడ్డి గారిని ఎన్డీఏ కూటమి నాయకులు కడప నగరంలోని హరిప్రియ హొటల్‌లో కేక్ కట్ చేయించి అభినందించారు. అనంతరం ప్రెస్ మీట్ నిర్వహించి, పులివెందుల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.తర్వాత, కడప జిల్లా టీడీపీ పార్టీ నూతన కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి, మారెడ్డి లతా గారితో కలిసి విజయోత్సవ సంబరాలు జరిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి గారు, ప్రభుత్వ విప్ %ఆ% కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి గారు, కడప జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవిత గారు, కమలాపురం ఎమ్మెల్యే చైతన్య రెడ్డి గారు, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి గారు, పులివెందుల ఇన్‌చార్జ్ బి.టెక్ రవి గారు, పార్టీ సీనియర్ నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు మరియు ఉత్సాహభరితమైన కార్యకర్తలు పాల్గొన్నారు.

# వై.ఎస్.ఆర్.కడప జిల్లా లో ఒంటిమిట్ట జడ్పి.టి.సి స్థానాలలో తెలుగు దేశం పార్టీ ఘన విజయం సాధించింది

**పులివెందులలో డిపాజిట్లు కోల్పోయిన వైసీపీ అభ్యర్థి**

**పులివెందుల కోట బద్దలైంది**

**కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



ఒంటిమిట్ట ,పులివెందుల జడ్పి.టి.సి ఉపఎన్నికలు దౌర్జన్యం కు లోకేష్ బాబు అభివృద్ధికి మధ్య జరిగిన ఎన్నికలో ప్రజాస్వామ్యం గెలిచిందని పులివెందుల కోట బద్దలైందని పులివెందుల వైసిపి అభ్యర్థి డిపాజిట్లు కోల్పోవడం వై.సీ.పి అతి నమ్మకాన్ని తిప్పి కొట్టిన తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు అని టిడిపి సీనియర్ నాయకులు %ఆ% క్రైస్తవ దలిత అభివృద్ధి సంస్థ, చైర్మన్ శ్రీ పందిటి.డేవిడ్ గారు అన్నారు గురువారం ఓట్ల లెక్కింపు అనంతరం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ పులివెందులలో వై.సి.పి. ది బలుపు అనుకున్నామని కానీ అది వాపు అని ఎన్నికలతో తెలిసిపోయిందని ఆయన ఎద్దేవ చేశారు గత ప్రభుత్వంలో కనీసం నామినేషన్ కూడా వేయకుండా దౌర్జన్యం దాడులు చేశారని ఆ విధంగా వారు గెలిచారని ఇప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా కూటమి ప్రభుత్వం ఎన్నికలు జరిపితే చతికిల పడ్డారని అన్నారు పులివెందులలో 30 సంవత్సరాలుగా ఓటు వేయలేదని అక్కడి ప్రజలు వాపోయారు అని ఇప్పుడు మేము ఓటు వేశామని చాలా ఆనందంగా ఉందని చెప్పారని అన్నారు ప్రజలు బుద్ధి బాగా చెప్పారని ఇప్పుడైనా వై.సి.పి. నాయకులు బుద్ధి తెచ్చుకుని నడుచుకోవాలన్నారు ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని కుట్రలు పన్నారని కానీ ప్రజలు తిప్పికొట్టి అఖండ మెజార్టీ ఇచ్చారని అన్నారు రానున్న ఎన్నికల్లో పులివెందులలో జగన్ కూడా డిపాజిట్ రాకుండా చేస్తామని అన్నారు ఈ విజయం పట్ల ప్రజలు టిడిపి కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

# ప్రతి ఒక్కరు ప్రతి ఇంటిపై జాతీయ జెండాలను ఎగుర వేయాలి

**పెదకూరపాడు ఆగస్టు 14**

కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయడం ద్వారా ప్రజలందరి మధ్య సమానత్వాన్ని ఐక్యమత్యాన్ని ప్రోత్సహించవచ్చని జనచైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు అన్నారు. పెదకూరపాడులోని జనచైతన్య సమితి కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా గురువారం జాతీయ జెండాలను ప్రదర్శించారు. ఈసందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ జాతీయ జెండా స్వేచ్ఛ సమానత్వం సూచిస్తుందని, జెండాపై ఉన్న ప్రతి రంగు, చిహ్నం భారతదేశ విభిన్న సంస్కృతులను,మతాలను, భావాలను సూచిస్తుందన్నారు. ఆగస్టు 15న ప్రతి ఇంటిపై త్రివర్ణ పథకాన్ని ఎగరవేయడం ద్వారా దేశ పౌరులంతా ఒకే తాటిపై ఉన్నారని,అందరు సమానమని సాటి చెప్పవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్,గంజి విజయ్ బాబు,మాదాసు శివకృష్ణ, పాగల్ వెంకటేశ్వర్లు,దాసరి విజయ్ బెన్నిబాబు తదితరులు ఉన్నారు.

# శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించకున్న ట్రైనీ కలెక్టర్ నేలటూరి శ్రీకాంత్ రెడ్డి

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



NELATURU SREEKANTH REDDY

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠాన్ని ట్రైనీ కలెక్టర్ నేలటూరి శ్రీకాంత్ రెడ్డి గురువారం సాయంత్రం 3 గంటలకు స్వామివారిని దర్శించకున్నారు. ఆయనకు బ్రహ్మంగారిమఠం ఆలయ మేనేజర్ ఈశ్వర చారి ఆధ్వర్యంలో సాదర స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు అందజేయడంతో పాటు స్వామివారి శేష వస్త్రంతో సన్మానించడంతోపాటు స్వామి వారి పుస్తకాలను అందజేశారు .ఈయన స్వగ్రామం కడప జిల్లా చెన్నూరు.వీరి తండ్రి చెన్నూరు సుబ్బారెడ్డి అలాగే ఈయనను బ్రాందీ షాప్ సుబ్బారెడ్డి అని కూడా పిలిచేవారు.గతంలో సుబ్బారెడ్డి మల్లేపల్లి బ్రాందీ షాపును టెండర్ ద్వారా దక్కించుకోవడం జరిగింది. అందువల్ల సుబ్బారెడ్డి మండల ప్రజలకు చాలామందికి సుపరిచితుడు.ఆయన కుమారుడు ఐఏఎస్ కు సెలెక్ట్ కావడం మఠం మండల ప్రజలకు కూడా ఎంతో గర్వ కారణం అని చెప్పవచ్చు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ కలెక్టర్ తో పాటు ఆయనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇది ప్రజాస్వామ్య విజయం

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



పులివెందుల, ఒంటిమిట్ట జడ్ పి టి సి ఎన్నికల్లో టిడిపి ఘనవిజయం సాధించడం ఇది ప్రజాస్వామ్య విజయమని బ్రహ్మంగారి మఠం తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షుడు నరసింహ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఒంటిమిట్ట, పులివెందుల జడ్ పి టి సి ఉప ఎన్నికల విజయం కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి మరియు ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా గెలుపొందిన పులివెందుల అభ్యర్థి లతా రెడ్డికి ఒంటిమిట్ట అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డికి ఆయన అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మైదుకూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శీలం వనజ గౌడ్ పాల్గొన్నారు.

# నీటి వనరులు సద్వినియోగం చేసుకోవాలి

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఈరోజు శ్రీయుత గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారూ నిర్వహించిన నీటి సంఘం అధ్యక్షులు మరియు ఉపాధ్యక్షులకు నీటి సంఘం సభ్యులకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నందు కొత్తపల్లి మండల కార్యాలయం నందు తహసీల్దార్ గారూ %G%. ఉమారాణి గారి ఆధ్వర్యం లో వీడియో కాన్ఫరెన్స్ కు నీటి సంఘం అధ్యక్షులు మల్లమ్మ కుంట తరుపున %P.ramanareddy%, మొండికట్ట చెరువు తరుపున %C%.చంద్రబాబు, ఈర్ల చెరువు తరుపున శ్రీనివాసులు తదితరులు హాజరు అయ్యారు. ఇందులో ముఖ్యమంత్రి నీటి సంఘం సభ్యులకు అవగాహన కల్పించి నీటి వనరులను ఏవిధంగా సకాలంలో సద్వినియోగం చేసుకోవాలో తెలియజేశారు. వారి బాధ్యతను గుర్తు చేస్తూ నీటి దుర్వినియోగం లేకుండా నీటి నిల్వ చేసి ఎలాంటి పంటలు పండించాలి అనే వాటి పట్ల అవగహన కల్పించారు.

# వాకిటి శ్రీనివాసులు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు

**ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్.**

**పత్తికొండ నూర్ (ఉదయంన్యూస్)**




పత్తికొండ టిడిపి కార్యాలయంలో టిడిపి సీనియర్ నాయకుడు వాకిటి శ్రీనివాసులు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్. హొసూర్ గ్రామంలో టిడిపి పార్టీకి ఎనలేని కృషిచేసిన వాకిట శ్రీనివాసులు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. హొసూర్ గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ గ్రామంలో టిడిపి పార్టీ బలోపేతానికి కృషి చేశాడని అన్నారు. ఆయన ఎదుగుదలను చూసి ఓర్వలేక దుండగులు దారుణానికి ఒడికట్టారు అన్నారు. వాకిటి శ్రీనివాసులు లేని లోటు టిడిపి పార్టీకి అలాగే హొసూర్ గ్రామానికి తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని అలాగే ఆయన కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండదండలుగా ఉంటామని ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ తెలియజేశారు.

# భాష్యం విద్యార్థుల హర్ ఘర్ తిరంగా ర్యాలీ




**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మిగనూరు పట్టణంలో భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ సార్ గారు, సీఈఓ అనిల్ సార్ గారి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు భాష్యం పాఠశాల ప్రిన్సిపాల్ మాచాని కవిత ఆధ్వర్యంలో విద్యార్థులు ఘనంగా ర్యాలీ నిర్వహించారు. నేడు జరగబోయే 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా స్వాతంత్ర సమరయోధులను వారి యొక్క త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహించిన ర్యాలీ భాష్యం స్కూల్ నుంచి ఎస్సార్ , సోమప్ప సర్కిల్ , గాంధీ విగ్రహం కూడలి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ మాచని కవిత మాట్లాడుతూ నేటి బాలులే రేపటి పౌరులని ప్రతి విద్యార్థిలో దేశభక్తి , దేశసేవ, దేశం పట్ల గౌరవం , విధేయత , అంకిత భావం ప్రతి పౌరుడు లో ఉండాలని , మనమంతా ఐక్యమత్యంతో ఉన్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని సూచించారు. ఇందులో చాంప్స్ ఇంచార్జ్ అనురాధ గారు మరియు వైస్ ప్రిన్సిపల్ నాగరాజు, ఉపాధ్యాయ బృందం కూడా పాల్గొన్నారు .

# జగన్.. నీకిదే చెబుతున్నా: బాబు వార్నింగ్...

**కడప బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్.. చేసిన వ్యాఖ్యలపై టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు సీరియస్‌గా స్పందించారు. జగన్ మీడియా సమావేశాన్ని చంద్రబాబు టీవీలో ప్రత్యక్షంగా వీక్షించినట్టు తెలిసింది. అనంతరం.. ఆయన మాట్లాడుతూ.. జగన్ నీకిదే చెబుతున్నా.. అంటూ గట్టి వార్నింగే ఇచ్చారు. ముఖ్యంగా తన పాలనను చంబల్ లోయతో పోల్చి మాట్లాడడాన్ని చంద్రబాబు సీరియస్‌గా తీసుకున్నారు. ఈ క్రమంలో మరింత సీరియస్ అయ్యారు. "నేనంటే ఏమనుకున్నావ్. మీ నాన్న వైఎస్‌కే భయపడలా. మీ అరాచకాలు.. అకృత్యాలు సాగుతాయని అనుకుంటే పొరపాటే. ఈ రోజు పులివెందులకు నిజమైన ప్రజాస్వామ్యం వచ్చింది. ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నీ తండ్రి, నీతాతల హయాంలో ఎప్పుడైనా ఇంత భారీ ఎత్తున పోలింగ్ జరిగిందా? ఖబడ్దార్.. ఇదే చెబుతున్నా.. నీ ఆటలు సాగనివ్వను., ఎక్కడికక్కడ అడ్డుకట్ట వేసి తీరుతా. నీకు దిక్కున్న చోట చెప్పుకో!" అని సంచలన వ్యాఖ్యలు చేశారు. పులివెందుల ఏమైనా పాకిస్తాన్‌లో ఉందా? .. అరాచకాలు సాగడానికి అని చంద్రబాబు ప్రశ్నించారు. ప్రజా స్వామ్యయుతంగా ఎన్నికల అధికారులు వ్యవహరించినందుకే.. 11 మంది నామినేషన్లు వేసి.. చివరి వరకు పోటీలో ఉన్నారని చంద్రబాబు గుర్తు చేశారు. తాజాగా చంద్రబాబు మంగళగిరి పార్టీ కార్యాలయంలో పర్యటించారు. ఈసమయంలోనే జగన్ మీడియా మీటింగ్ ప్రత్యక్షంగా వీక్షించారు. అనంతరం.. ఆయన ప్రజల నుంచి వినతులు తీసుకున్నారు. వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన చంద్రబాబు.. "వైయస్ హయాం నుంచి పులివెందులలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక జరగలేదు. ఈసారి మాత్రమే ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. దీనిని జగన్ జీర్ణించుకోలేక పోతున్నాడు. ఆయనకు ఒక్కటే చెబుతున్నా.. గుర్తు పెట్టుకోవాలి. నీ అరాచకాలు జరగవు. గంజాయి బ్యాచ్‌కి, రౌడీలకు మద్దతు పలికే నీకు.. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే హక్కులేదు. శాంతిభద్రతలు పటిష్ఠంగా ఉన్నాయి కాబట్టే.. ప్రజలు ఓటు వేసి.. పులివెందులను కాపాడాలని కోరుకున్నారు." అని వ్యాఖ్యానించారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు అధికారులకు సూచించారుగురువారం పెద్దమందడి మండలం మోజర్ల గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఆయన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారుకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యాభివృద్ధికి పాటుపడిందని ఇందులో భాగంగానే వసతి గృహాల్లో, గురుకులాల్లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఉద్దేశంతో 40% మెస్ చార్జీలను పెంచి ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారుప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థులకు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనాన్ని నాణ్యవంతంగా అందించాలనీ ప్రధానోపాధ్యాయుడు యుగంధర్ ను ఆదేశించారుఅనంతరం విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజననికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారుకార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, జిల్లా మహిళాసమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ %zptc% వెంకటస్వామి, మాజీ ఎంపిటిసి సత్యారెడ్డి, సాయిచరణ్ రెడ్డి, తిరుపతిరెడ్డి, బాబూరెడ్డి, వెంకట్రామిరెడ్డి, టైలర్ రవి, గట్టు యాదవ్, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పాత్రికేయులు ప్రజాపక్షంగానే పనిచేయాలి.

**ఉదయం న్యూస్ వనపర్తి**




పనిచేసే ప్రతి జర్నలిస్టుకు పక్కా ఇల్లు నిర్మాణంపాత్రికేయ భవన ప్రారంభ కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి .పాత్రికేయులు (జర్నలిస్టులు) ఎప్పటికీ ప్రజాపక్షంగానే ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికై వారదులుగా వ్యవహరించాలని, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.గురువారం ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పాత్రికేయుల భవనాన్ని ఆయన ప్రారంభించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులో పార్టీలకతీతంగా పనిచేయాలన్నారు.
బినిజా నిజాలు నిర్ధారించుకొని రాసే వార్తలకు ఎప్పటికీ ప్రజాధరణం ఉంటుందని.మొక్కుబడి వార్తలు వ్యక్తిగత విమర్శలతో కూడిన వార్తలు నిరాధార వార్తలు మనుషుల మధ్య వ్యత్యాసాన్ని పెంచుతాయే తప్ప దేనికి ఉపయోగపడని అలాంటి వార్తలను రాసేవాళ్లను సైతం ప్రోత్సహించరాదని ఎమ్మెల్యే సూచించారు జర్నలిస్టులకు ఉన్న సమస్యలు తెలుసునని వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ప్రతి జర్నలిస్టుకు భేదాభిప్రాయాలు లేకుండా ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. తాను సొంతంగా జర్నలిస్టు కుటుంబాలకు భీమా చేయిస్తానని చెప్పానని అందుకు సంబంధించిన పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే
తెలిపారుస్థానిక నాయకులు, జర్నలిస్టులు సమన్వయంతో పనిచేయా లన్నారు.ఖిల్లా గణపురం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రెస్ క్లబ్ భవన అభివృద్ధికి తాను ఎల్లవేళలా సహకరిస్తానని రానున్న రోజుల్లో ఖిల్లా గన్నపురం ప్రెస్ క్లబ్ జిల్లాకే మోడల్ గా తీర్చిదిద్దామని ఎమ్మెల్యే పేర్కొన్నారు కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, మండల అధ్యక్షులు విజయకుమార్, శ్యాంసుందర్, రవి నాయక్, ఆగారం ప్రకాష్, గంజాయి రమేష్, నవీన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# అంగన్వాడి విద్యార్థులకు అన్నప్రాసన చేసిన ఎమ్మెల్యే.

**ఉదయం న్యూస్ వనపర్తి**

పెద్దమందడి మండలం మోజర్ల గ్రామ అంగన్వాడి కేంద్రంలో గురువారం నిర్వహించిన అన్నప్రాసన కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై విద్యార్థులకు అన్నప్రాసన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలను సైతం బలోపేతం చేస్తున్నామని కేంద్రాలకు వచ్చే చిన్నారులకు నాణ్యమైన పూర్వపు విద్యను అందించాలని ఎమ్మెల్యే అంగన్వాడి టీచర్లను ఆదేశించారు.అనంతరం అంగన్వాడీ టీచర్లు ఎమ్మెల్యే కి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ %ఓజ్్ఞ% వెంకటస్వామి, మాజీ ఎంపిటిసి సత్యారెడ్డి, సాయిచరణ్ రెడ్డి, తిరుపతిరెడ్డి, బాబూరెడ్డి, వెంకట్రామిరెడ్డి, టైలర్ రవి, గట్టు యాదవ్, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కారంపూడి చెన్నకేశవ స్వామి దేవస్థానం చైర్మన్ గా లక్ష్మీనారాయణ నియామకం

**మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి కి కృతజ్ఞతలు తెలిపిన లక్ష్మీనారాయణ**

**కారంపూడి, ఉదయం న్యూస్, ఆగస్టు 14 :**



పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలో స్వయంభూగా వెలిసిన శ్రీ భూదేవి సమేత చెన్నకేశవ స్వామి దేవస్థానం చైర్మన్ గా బోడిగొడుగుల.లక్ష్మీనారాయణ ను మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సిఫార్సు మేరకు రాష్ట్ర ప్రభుత్వం గురువారం నియమిచ్చారు. మిగతా వారిని ధర్మకర్తలుగా కాలే స్వప్న, వలే మమత, కొండ విష్ణుదేవి, సాగినబోయిన పద్మ, ఆట్లూరి వెంకటనారాయణ, పల్లిశెట్టి శ్రీనివాసరావు, వడ్ల మల్లికార్జునరావు, సాగి వెంకటేశ్వర్లు, అర్చకుడుగా కోమండూరి సత్యనారాయణ చార్యులను నియమించారు. ఈ సందర్భంగా కారంపూడి దేవాదాయ శాఖ అధికారి కొల్లి. హనుమంతరావు ఆధ్వర్యంలో త్వరలో ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా వారు తమపై నమ్మకంతో ఈ ధర్మకర్తలుగా నియమించినందుకు చాలా సంతోషంగా ఉందని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# హంద్రీనీవాకు గుండ్లకొండ దగ్గర స్లూయిస్ ఏర్పాటు చేయాలి.....

## మండలాన్ని కరువు నుండి కాపాడాలి.... సిపిఎం

**ఉదయం న్యూస్: దేవనకొండ ఆగస్టు 14**



గుండ్లకొండ దగ్గర హంద్రీనీవాకు స్లూయిస్ ఏర్పాటు చేసి కోటకొండ, మాచాపురం వరకు రైతాంగానికి సాగునీరు ఇవ్వాలని సిపిఎం జిల్లా నాయకులు బి.వీరశేఖర్ డిమాండ్ చేశారు... గురువారం నాడు అపార్టీ జిల్లా నాయకుల బి. వీర శేఖర్ మండల కమిటీ సభ్యులు అశోక్, యూసుఫ్ భాషా,సూరి మహబూబ్ బాషాలతో సిపిఎం పార్టీ మండల కమిటీ బృందం పందర్ల పల్లె, గుండ్లకొండ, నల్లచలిమిల గ్రామాల దగ్గర హంద్రీనీవా ప్రధాన కాలువను పరిశీలించారు ...
ఈ సందర్భంగా వీరశేఖర్ మాట్లాడుతూ గుండ్లకొండ దగ్గర నుంచి కోటకొండ చెరువు, మాచాపురం చెరువు వరకు కాలువ ద్వారా నీటిని తరలించడం వలన 12 గ్రామాల పరిధిలోని పదివేల ఎకరాలకు పైగా సాగునీరు అందించవచ్చుని పది చెరువులకు నీటిని మళ్లించవచ్చని పేర్కొన్నారు గత వేసవిలో హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పు సందర్భంగా పాణ్యం ,పత్తికొండ నియోజకవర్గం లలో స్లూయిజ్ ల ఏర్పాటు కొరకు ఆ నియోజకవర్గానికి సంబంధించిన ఎమ్మెల్యేల కృషి వలన దాదాపు 8 కి పైగా అయా ప్రాంతంలో స్లూయిజ్ లో ఏర్పాటు కొరకు అనుమతి ప్రభుత్వం నుండి తెచ్చుకున్నారని అయితే ఆలూరు నియోజకవర్గం లో ఒక్క స్లూయిజ్ కు కూడా అనుమతి ఇవ్వకపోవడం నియోజకవర్గ ప్రజానీకం పట్ల వివక్ష చూపడమేనని పేర్కొన్నారు, దాదాపు 15 సంవత్సరాలకు పైగా ఈ ప్రాంత ప్రజలు రాజకీయాలకు కతీతంగా వివిధ సందర్భాలలో వారు ప్రాతినిధ్యం వహిస్తున్న రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులకు కూడా విజ్ఞప్తి చేసుకున్నారని అయితే స్లూయిజ్ ఏర్పాటు చేయడంలో ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కపెడుతున్నాయని విమర్శించారు, గుండ్లకొండ, గుడిమరాళ్ల, బంటుపల్లి, బేతపల్లి, చెలిమిచిలిమిల, బండపల్లి, కోటకొండ, మాచాపురం ,బుర్రకుంట, వెంకటాపురం ,పల్లె దొడ్డి గ్రామాలకు ఈ స్లూయిజ్ ఏర్పాటు చేయడం ద్వారా సాగునీరు వచ్చేటువంటి అవకాశం ఉందని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని స్లూయిజ్ ఏర్పాటుకు ,కాలువ నిర్మాణం కోసం ప్రయత్నించాలని వారువిజ్ఞప్తి చేశారు సాగునీరు లేకుంటే మండలంలోని పైతట్టు గ్రామాలు ,ఆయా గ్రామాల పరిధిలోని సాగు భూములూ బీడు భూములుగా మారే అవకాశం ఉందని ,ఇప్పటికే వ్యవసాయం భారమై గ్రామాలు విడిచి పట్టణాలు కూలీలుగా వెళ్లేటువంటి ప్రక్రియ మొదలయిందని ఇప్పటికైనా పాలకులు కళ్ళు తెరిచి అవకాశంలో ఉన్న, అందుబాటులో ఉన్న సాగునీటి వనరులను ఉపయోగించుకోవాలని తద్వారా తమ పేరును శాశ్వతంగా మండలం లో నిలుపుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు .ప్రభుత్వం వైఖరికి ఇలాగే కొనసాగితే, మండలం పట్ల నిర్లక్ష్యం వహిస్తే రాబోయే రోజుల్లో మండలంలో సాగునీటికై, గుండ్లకొండ దగ్గర స్లూయూజ్ కొరకు, పంట కాలవలు నిర్మాణం, హంద్రీనీవా పెండింగ్ పనుల పూర్తి కై సిపిఎం పార్టీ ప్రజల ను ఐక్యం చేసి ఐక్య ఉద్యమాలు నిర్మిస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు మహేంద్ర ఉపాధ్యక్షులు నాగేంద్ర, అనిల్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వీరేంద్ర నాయుడు సిఐటియు నాయకులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# కడమకుంట్ల గ్రామపంచాయతీ లోని సమస్యలను పరిష్కరించండి

**జిల్లా కలెక్టర్ కు సమస్యలను వివరించిన సర్పంచ్ మస్తాన్ బీ,గౌరవ సలహాదారుడు సుల్తాన్.**

**తుగ్గలి: ఉదయం న్యూస్:**



కర్నూలు జిల్లా,పత్తికొండ నియోజకవర్గం ,తుగ్గలి మండలంలోని గల కడమకుంట్ల గ్రామ పంచాయతీలో గల ప్రధానమైన సమస్యలను పరిష్కరించాలని కర్నూల్ జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా కు కడమకుంట్ల గ్రామ సర్పంచ్ మస్తాన్ బీ, గ్రామ గౌరవ సలహాదారుడు సుల్తాన్ లు ప్రత్యేక సదస్సులో గురువారం రోజున వివరించారు. కర్నూలు నందు కలెక్టర్ నిర్వహించిన ప్రత్యేక సదస్సులో పాల్గొని వారు మాట్లాడుతూ కడమకుంట్ల నుండి రోడ్లపాడు రోడ్డు,లంకాయపల్లి నుండి కడమకుంట్ల కు రోడ్డు వెయ్యాలని వారు కలెక్టర్ కు తెలియజేశారు.అదేవిధంగా కడమకుంట్ల, లంకాయపల్లి,రోళ్ళపాడు తాండ,ఎల్లమ్మగుట్ట తాండ గ్రామాలలో స్మశానవాటికలు లేనందున వాటికి కావాల్సిన స్థలాలు ఏర్పాటు చేయాలని,హుసేనాపురం గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని వారు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు.అనంతరం వారు జిల్లా కలెక్టర్ కు శాలవాను కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భర్త బొజ్జులు సాహెబ్,రోళ్ళపాడు వెంకటేశ్వర్లు,దుబ్బ రాజాసాహెబ్,చిట్టి, నసరుద్దీన్,సచివాలయ ఇంజనీర్ అసిస్టెంట్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల కేంద్రంగా ప్రజాప్రతినిధుల నకిలీ లెటర్లతో మోసం.

## పోలీసుల అదుపులో నకిలీ లెటర్లు తయారు చేసిన వ్యక్తి.

## విచారణ జరుగుతుందన్న నంద్యాల వన్ టౌన్ పోలీసులు

మోసానికి కాదేది అనర్హం అన్నట్లు నంద్యాల కేంద్రంగా ఏకంగా టి టి డి దర్శనం కోసం నకిలీ లెటర్ తయారు చేసి వేల రూపాయలకు అమ్ముకొని సొమ్ము చేసుకున్న వ్యక్తి పోలీసుల అదుపులో ఉన్నారని, భాధితుల ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నామని నంద్యాల వన్ టౌన్ పోలీసులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. నంద్యాల వన్ టౌన్ పరిధిలోని బైర్ మల్ వీధిలో అద్దెకు నివాసం ఉంటున్న ఈ. వెంకటేశ్వర్లు అను యువకుడు నంద్యాల జిల్లా, కర్నూలు జిల్లాల పరిధిలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అధికారిక లెటర్లను పోలీ ఉండేలా నకిలీ లెటర్లు తయారు చేస్తూ, ఏకంగా ప్రజా ప్రతినిధుల సంతకాలు కూడా ఫోర్జరీ చేసి వాటిని ఉద్యోగ బదిలీలకు, కొత్త ఉద్యోగాలకు, ఏకంగా తిరుమల దర్శనం కోసం తయారు చేసి వేలాది రూపాయలు నకిలీ లెటర్లు అమ్ముకొని సొమ్ము చేసుకున్నట్లు భాధితులు గురువారం నంద్యాల వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మోసం నంద్యాల ఎంపీ లెటర్, సంతకంను ఫోర్జరీ చేసి తిరుమల శ్రీ వెంకటేశ్వర్లస్వామి దర్శనం కోసం వెళ్లిన బాధితులకు బుధవారం (13-08-2025)వ తేదీన తిరుమల టి టి డి జే ఈ ఓ కార్యాలయంలో వద్ద బయటపడింది. ఇది ఎంపీ లెటర్ కాదు, నకిలీ లెటర్ అని దర్శనం లేదని చెప్పడంతో మోసం బయట పడింది. వెలుగోడు మండలం గుంతకంధాల గ్రామానికి చెందిన ఈ. వెంకటేశ్వర్లు అను యువకుడు నంద్యాల పట్టణంలోని బైర్మల్ వీధిలో అద్దెకు ఉంటూ ఈ మోసానికి పాల్పడినట్లు భాధితులు నెల్లూరు జిల్లా వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితులే మోసం చేసిన వ్యక్తి వెంకటేశ్వర్లు ను నంద్యాల వన్ టౌన్ పోలీసులకు అప్పగించారు. పోలీసుల విచారణ లో వెంకటేశ్వర్లు నుంచి అనేక కొత్త కొత్త మోసాలు కూడా రాబట్టినట్లు తెలుస్తోంది. వెంకటేశ్వర్లు ఫోన్ డేటా ఆధారంగా బైర్మల్ వీధిలోని ఆయన అద్దెకు ఉంటున్న రూములో , ఆయన సొంత గ్రామం గుంతకంధాలలో కూడా పోలీసులు సోదాలు చేశారు. ఈ సోదాల్లో వెంకటేశ్వర్లు మోసాలు అనేకం ఉన్నట్లు తెలుస్తోంది. మంత్రి %చీీణ% ఫరూక్ పేరుతో కొందరికి ఉద్యోగాలకు నకిలీ మంత్రి లెటర్లు కూడా తయారు చేసినట్లు, మట్కా నెంబర్లు, ప్రజా ప్రతినిధుల ఫోర్జరీ సంతకాలు కొన్ని లెటర్లు గుర్తించినట్లు తెలుస్తోంది. పట్టణం లోని సౌజన్య కాంప్లెక్స్ లోని మీ సేవా కేంద్రంలో వెంకటేశ్వర్లు నకిలీ ప్రజా ప్రతినిధుల లెటర్లు ప్రింట్ తీసినట్లు విచారణలో తెలుస్తోంది.విచారణ జరుగుతుంది. వన్ టౌన్ సి ఐ సుధాకర్ రెడ్డి. బాధితుల ఫిర్యాదు మేరకు వెంకటేశ్వర్లు పై విచారణ చేస్తున్నాం. అన్ని విచారణ చేసి తెలుపుతాం. యువత చెడు మార్గంలో నడువవద్దు. నరహరి విశ్వనాథ్ రెడ్డి.నంద్యాల ఎంపీ లెటర్, ఆమె సంతకం ఫోర్జరీ చేసి మోసానికి పాల్పడ్డ ఈ. వెంకటేశ్వర్లు పై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశామని, బుధవారం టి టి డి జే ఈ ఓ కార్యాలయం వద్ద నెల్లూరు జిల్లా కు చెందిన చంద్రకళ అను మహిళ కుటుంబం దర్శనం కోసం వెళ్లగా ఈ మోసం బయట పడిందని, యువత చెడు మార్గంలో వెళ్ళవద్దని, భాదితులకు పోలీసులు న్యాయం చేస్తారన్నా నమ్మకం ఉందని టీడీపీ నాయకులు, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి గురువారం చెప్పారు.

# కొలిమిగుండ్ల మండలంలో పర్యటించిన బిసి ఇందిరమ్మ...

**కొలిమిగుండ్ల ఆగస్టు 14 (ఉదయం న్యూస్):**



కొలిమిగుండ్ల మండలంలోని కలవటాల చింతలాయ పల్లె గ్రామాలలో రోడ్ల భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ గురువారంనాడు పర్యటించారు. రెండు గ్రామాలలో నిర్వహించిన వివాహ వేడుకల్లో బీసీ ఇందిరమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం బిసి ఇందిరమ్మ, కొలిమిగుండ్ల మండల టిడిపి అధ్యక్షుడు మూలె రామేశ్వర్ రెడ్డి, కలవటాల కృష్ణ రంగారెడ్డి, జయలక్ష్మి రెడ్డి, వివేక్ రెడ్డి, కొండారెడ్డి పరమేశ్వర్ రెడ్డి ఎర్రగుడి రాజగోపాల్ ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉదయం న్యూస్



# సంఘవిద్రోహులకు సంక్షేమ పథకాలు వద్దు

**ఉదయం న్యూస్:-**



రాష్ట్రంలో నానాటికి రౌడీయిజం పెరుగుతూ నేరగాళ్లు పోలీసులపైనే తిరగబడి స్థితి వచ్చింది.రాష్ట్రంలో పెరుగుతున్న అనుచిత పథకాలతోనే సమాజంలో పని సంస్కృతి తగ్గి బాధ్యతారహిత్యం నేరాలు పెరిగిపోతున్నాయి. కాబట్టి సంఘవిద్రోహులకి సంక్షేమ పథకాలను నిలిపివేయాల ప్రభుత్వా నిర్ణయం మంచిదేనని నందికొట్కూరు మండలం బ్రాహ్మణ కొట్కూర్ గ్రామం తెలుగుదేశం నాయకుడు బిజ్జుల శ్రీకాంత్ రెడ్డి రాష్ట్రంలో సుపరిపాలన కోసం గత వైసీపీ ప్రభుత్వం భారీగా పెంచిన విద్యుత్ బస్ ఛార్జీలను తగ్గిస్తుందని ఖాళీగా ఉన్న లక్షలాది ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తుందని రాష్ట్రంలో కూటమిని గెలిపించారు. ప్రజల శాంతి భద్రత విషయంలో సంఘవిద్రోహుల పట్ల యూపీ ప్రభుత్వం పట్ల వల్లే కాకపోయినా కొంత కఠినంగా వ్యవహరించాలి.దండం దశ భవెత్ అని కదా పెద్దల సామెత ఇక హామీల విషయానికొస్తే పెద్దలకు ఇచ్చే పింఛన్లు తక్షణమే పెంచామని గానీ మహిళలకు ఉచిత ప్రయాణం బస్సు వంటివి ప్రజానీకం డిమాండ్ చేయలేదు.

బీహార్లో నేటికీ వృద్ధాప్య పింఛన్ నెలకు 400 వందలే అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో 1100 రూపాయలకు పెంచారు.ఇప్పుడు మన రాష్ట్రంలో నెలకు 4000 రూపాయలు పెంచారు.ఇప్పుడు మన రాష్ట్రంలో నెలకు నాలుగు వేల రూపాయలు అధిక పన్నుల భారం వస్తున్నాం గనుక తప్పులేదని పింఛన్, రేషన్, వంటి సంక్షేమ పథకాలే పార్టీని గట్టెక్కిస్తాయనిభ్రమ నుంచి ప్రభుత్వం బయటపడాలి. ఇప్పుడు ప్రభుత్వం భావిస్తున్నట్లు సంఘవిద్రోహులకు సంక్షేమ పథకాలు నిలిపివేసిన అనహరులకు వాటిని రద్దు చేసిన ఎంతో ప్రజాధనం ఆదా అవుతుంది.అవినీతి అక్రమాలు తగ్గుతాయి. కొత్త పథకాల కంటే తక్షణమే చార్జీల భారం తగ్గిస్తే సంక్షేమ పథకాలను ఆశించని వారికి మేలు జరుగుతుంది. ఏమి ఇక ముందు గతంలో వలె రిటైర్మెంట్ 60 సంవత్సరాల నుంచి 58 సంవత్సరాలకి తగ్గించి ఆ ఖాళీలను కొంతకాలం తాత్కాలిక ప్రతిపాదకన భర్తీ చేస్తే మేలు జరుగుతుంది. కొంతమంది ఉద్యోగులు ఎవరైనా పొడిగింపు కోరితే ప్రభుత్వము అంగీకరించవచ్చు అప్పుడు ఉద్యోగులకి ఇబ్బంది ఉండదని తెలుగుదేశం నాయకుడు బిజ్జుల శ్రీకాంత్ రెడ్డి అన్నారు.

# శ్రీవారి దర్శనం 'గదుల' పేరుతో నకిలీ వెబ్ సైట్లు

**భక్తులు అప్రమత్తంగా ఉండాలని టీటీడీ పిలుపు:**

**తిరుమల, ఉదయం న్యూస్**




తిరుమలలో ఇటీవల దేవుడి పేరు మీద నకిలీ వెబ్ సైట్లు సృష్టించి, భక్తులను తప్పుదోవ పట్టించి విరాళాలు, శ్రీవారి దర్శనం, ప్రసాదాల రూపంలో దండుకుంటున్నారు కొంతమంది కేటుగాళ్లు. దర్శనాలు, గదులు, ప్రసాదాల విషయంలో ఏర్పాటు చేసిన నకిలీ వెబ్ సైట్ల మాయలో పడితే ఆలస్యంగా అయినా మోసపోయామని తెలిసిపోతుంది. అచ్చంగా అసలు వెబ్ సైట్లను పోలినట్టే ఈ నకిలీ వెబ్ సైట్లు కూడా ఉండటం విశేషం. దాదాపు 30 కు పైగా నకిలీ వెబ్ సైట్ లను గూగుల్ నుంచి తొలగించారు అధికారులు.

తిరుపతి జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, ఆదేశాల మేరకు తిరుమల పోలీసులు గూగుల్ సెర్చ్ ఇంజన్ లో మొత్తం 32 నకిలీ వెబ్ సైట్లు గుర్తించి.. 28 వెబ్ సైట్లను తొలగించారు. శ్రీవారి భక్తులకు తిరుమల కొండపై కేవలం. %https://www.Tirumala.org% మాత్రమే తిరుమల తిరుపతి దేవస్థానం అధికారిక వెబ్ సైట్. మరే ఇతర వెబ్ సైట్లు అధికారిక వెబ్ సైట్లు కాదు, దీనిని భక్తులు గుర్తించి జాగ్రత్తలు వహించి మోసపోకుండా ఉండవలెనని టీటీడీ సూచించింది. నకిలీ వెబ్ సైట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని భక్తులకు పిలుపునిచ్చింది.

టీటీడీ కీలక సూచనలు:

భక్తులు ఎవరైనా గూగుల్ లో సెర్చ్ చేసేటపుడు నకిలీ వెబ్ సైట్ లలో ఏదైనా గెస్ట్ హౌస్ పేరుమీద ఉంటే అవి నకిలీవని తెలుసుకోవాలి.

ఉదాహరణకు సప్తగిరి గెస్ట్ హౌస్, రాంబగీచ గెస్ట్,హౌస్ నందకం గెస్ట్ హౌస్, పద్మావతి నిలయం లాంటి పేర్లతో ఉండే వెబ్ సైట్లు ఏవి కూడా అధికారిక వెబ్ సైట్లు కాదు. ఇవన్నీ నకిలీ వెబ్ సైట్లు అని భక్తులు గమనించగలరు.

అదేవిధంగా ఎవరైనా వాట్సప్ కాల్ ద్వారా మీకు క్యూఆర్ కోడ్ పంపి పేమెంట్ చేయమంటే ఎట్టి పరిస్థితుల్లో చేయకూడదు. అలాంటి సందర్భంలో వెంటనే మీకు దగ్గరగా ఉండే పోలీస్ స్టేషన్లో కానీ, లేదా 100 లేదా112 కానీ, టీటీడీ టోల్ ఫ్రీ నెంబర్ 18004254141 కు కాల్ చేసి మీ అనుమానాలను క్లియర్ చేసుకోవలెను.

# నాడు ఉమేష్ చంద్ర....నేడు కోయ ప్రవీణ్

**ఇద్దరు ఐపీఎస్ లు మార్చిన కడప కథ!**

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**





ఉమ్మడి రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాలకు, రౌడీ మూఖలకు సింహస్వప్నంగా నాడు ఐపిఎస్ ఉమేష్ చంద్ర కడపలో శాంతి భద్రతల పరిరక్షణలో రౌడీ మూకల పీచమణిచిన ఉమేష్ చంద్ర కడప ఎస్పీగా ఉమేష్ చంద్ర పనితీరుపై ఇప్పటికీ కడపలో ప్రస్తావన వైఎస్ రాజారెడ్డి గూండాయిజానికి, ఫ్యాక్షన్ రాజకీయాలకు చెక్ పెట్టిన ఉమేష్ చంద్ర కఠిన చర్యలతో కడపలో ఫ్యాక్షన్ నాయకుల తొక్కిపడేసిన ఉమేష్ చంద్ర నేడు మళ్లీ ఉమేష్ చంద్రను గుర్తు తెచ్చేలా ఐపిఎస్ కోయ ప్రవీణ్ పులివెందులలో ఉప ఎన్నికలు ప్రశాంతంగా జగపడంలో కీలక పాత్ర పోషించిన ప్రవీణ్ 30 ఏళ్ల తరువాత స్థానిక ఎన్నికల్లో నామినేషన్లు, పోలింగ్ వైసీపీ దౌర్జన్యకాండ సాగకుండా కఠినంగా వ్యవహరించిన పోలీసులు తొలి సారి శాంతియుతంగా, సక్రమంగా పులివెందుల ఎన్నికలు అవినాష్ రెడ్డి అక్రమాలకు అవకాశం లేకుండా కఠినంగా వ్యవహరించిన పోలీసులు కింది

స్థాయి సిబ్బంది

సహకరించకపోవడంతో రంగంలోకి దిగిన కర్నూలు రేంజ్ డిఐజీ కోయ ప్రవీణ్ నిజాయితీ అధికారిగా, ముక్కుసూటి ఆఫీసర్ గా కోయ ప్రవీణ్ కు పేరు ఎన్నికల నిర్వహణ సక్రమంగా జరిగేలా చేయడంతో సక్సెస్ అయిన సీనియర్ ఐపిఎస్ దీంతో కోయ ప్రవీణ్ పై మాజీ సిఎం అనుచిత వ్యాఖ్యలు వాడు వీడు అంటూ ఒక సీనియర్ ఐపిఎస్ అధికారిని దూషించిన వైఎస్ జగన్

# విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

**ఉదయం న్యూస్ వనపర్తి**



గోపాల్ పేట్ బుధవారం గోపాల్ పేట్ మండల పరిధిలోని పొల్కెపహాడ్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన తిరుపతి రెడ్డి అనే వ్యక్తి విద్యార్థులకు అందరికీ ఉచితంగా బూట్లు, టై, బెల్ట్ పంపిణీ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ లిరావుల గిరిధర్ ఐపీఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎస్పీ కి విద్యార్థిని విద్యార్థులు స్వాగతం తెలిపారు. ఎస్పీ విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారుఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ... బాలలకు తరగతి గదిలోనే ఉజ్వలమైన భవిష్యత్తు ఉంది అన్నారు. ప్రజలకు చట్టాలు, శిక్షలు సప్రవర్తన పై అవగాహన కల్పిస్తున్నాం అని తెలిపినారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ కష్టపడి చదవాలి, ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మాతృభూమికి మంచి పేరు తేవాలి, ప్రజలకు సేవలు అందించే విధంగా ఎదగాలి అన్నారు. చాలా సంత్సరాల క్రితం చదువుకోవడానికి సరియైన వసతులు లేవు ఇప్పుడు పరిస్తితి మారినది ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక వసతులు కల్పించి ఉన్నతమైన నాణ్యమైన సాంకేతిక విద్య అందిస్తుంది అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎన్నో నైపుణ్యాలతో విద్యను బోధిస్తున్నారు అన్నారు. విద్యార్థులు మంచి పుస్తకం, మంచి స్నేహితున్ని ఎంచుకుంటే చాలా సాధించవచ్చు అన్నారు.

జిల్లాలో రాష్ట్రంలో ఉన్న ప్రముఖులు, విద్యావంతులు, అధికారులు చాలావరకు అందరూ ప్రభుత్వ పాఠశాలలో చదివి వచ్చినవారే అన్నారు. విజయం సాధించిన వారి జీవితాలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ పాఠశాలలో చదివి ఈ సంవత్సరం 10వ తరగతిలో మంచి మార్కులు తెచ్చుకుని ప్రతమ స్థానం విద్యార్థికి రూ.10,116/- , ద్వితీయ స్థానం విద్యార్థికి రూ.5116/- జిల్లా పోలీసు శాఖ తరపున బహుమతిగా ఇస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో గోపాలపేట ఎస్సై,నరేష్, గోపాల్ పేట్ మండలం విద్యాశాఖ అధికారి,ప్రభాకర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఈశ్వరచారి. పాఠశాల ఉపాధ్యాయులు, శంకర్, నాగేంద్రం, కవిత,స్వామి, తెజేశ్వర్ రాజశేఖర్ , సునీత, ఈశ్వర్ శాస్త్రి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# బేతంచర్ల పట్టణంలో భారీ జాతీయ జెండాతో ర్యాలీ

**బేతంచర్ల ఉదయం న్యూస్**

హర్ ఘర్ తిరంగా భారీ ర్యాలీ స్థానిక కొత్త బస్టాండ్ నుండి రైల్వేస్టేషన్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కేంద్రమాజీ మంత్రి, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయప్రకాశ్ రెడ్డి జాతీయజెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ లో 300 అడుగుల జాతీయ జెండా తో సరస్వతీ శిశు మందిర్ పాఠశాలల విద్యార్థులు, ౣన సరస్వతీ కాలేజీ ఇంటర్, డిగ్రీ విద్యార్థులు జాతీయ జెండా లతో దేశభక్తి నినాదాలు చేస్తూ భరతమాత వేషధారణ తో చెక్కభజన, ఘోష్ వాయిద్యాల తో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలతో పాటు ఆర్మీ ఉద్యోగులు, రోటరీ క్లబ్ సభ్యులు,వైద్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు, మారుతికృష్ణ, బుగ్గన చంద్రమౌళీశ్వరరెడ్డి , నాగమోహన్, సీనియర్ న్యాయవాది నందిపల్లె నారాయణ, రాఘవరెడ్డి, ఎల్లానాగయ్య,మధుమోహనరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# రేవంత్ సర్కార్‌కు సుప్రీంకోర్టులో వరుస ఎదురుదెబ్బలు.!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



రేవంత్ సర్కార్‌కు సుప్రీంకోర్టులో వరుస ఎదురుదెబ్బలు

తెలంగాణ సర్కార్‌కు సుప్రీంకోర్టులో వరుస ఎదురుదెబ్బలు తగిలాయి. ఇటీవల పార్టీ ఫిరాయించిన పది మంది ఎమ్మెల్యేలపై మూడు నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీం సంచలన తీర్పు ఇచ్చింది. తాజాగా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియమితులైన కోదండరామ్, అలీఖాన్ నియామకాన్ని రద్దు చేస్తూ సర్వోన్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. దీంతో రేవంత్ సర్కార్‌కు స్వల్ప వ్యవధిలో రెండు ఊహించని పరిణామాలు ఎదురయ్యాయి.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి జిల్లా ఎస్పీ

**ఉదయం న్యూస్ వనపర్తి.**



రానున్న 3 రోజులు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని, వాతావరణ శాఖ సూచించిందని, భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్., సూచించారు. ప్రమాద కారణాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని అన్నారు. జలాశయాలు చెరువులు, కుంటలను చూడడానికి వెళ్లకూడదని, జలాశయాలు నిండు కుండలా మారి ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉంటుందన్నారు. పొంగి పొర్లుతున్న వాగులను దాటడానికి ప్రయత్నించకూడదని అన్నారు. అత్యవసర సమయంలో డైల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712656739 ను సంప్రదించవలసిందిగా సూచించారు.

జిల్లా పోలీసు అధికారులు 24ణ7 అనుబాటులో ఉండి అప్రమత్తంగా ఉండాలని, చెరువులు కుంటలకు చూడటానికి ఎవ్వరూ వెళ్ళకుండా ప్రమాద సూచిక బోర్డ్ లను ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. ఎస్సైలు. ప్రత్యేకంగా తమ తమ ఏరియాలో ఉన్న చెరువులు కుంటలను సందర్శించి, ప్రమాద అంచున ఉన్న ఆనకట్టల సమాచారం అందించాలని ఎస్పీ అన్నారు.

**భారీ వర్షాల దృష్ట్యా పాటించవలసిన జాగ్రత్తలు:**

లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలి.
అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదు.
ప్రమాద కారణాల దృష్ట్యా చెరువులు, కుంటలను చూడటానికి వెళ్లారాదు.
రైతులు పొలాలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలి.
విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చేతులతో తాకకకూడదు.
నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లారాదు.
వాగులు వంకలు బ్రిడ్జ్ లపై నుండి పొంగి, పొరలే సమయంలో దాటాడానికి ప్రయత్నించరాదు.
పాడైన పాత భవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాలలో నివాసం ఉండరాదు.

# వడ్డేపల్లి ఇసాన్ రాణా పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు:

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**



సిద్దిపేట జిల్లా కోహెడ మండలం, కోహెడ గ్రామంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు.. కుమారుడైన వడ్డేపల్లి ప్రదీప్. కోడలు చైతన్య. కుమారుడు వడ్డేపల్లి ఇసాన్ రాణా పుట్టినరోజు వేడుకలు, కోహెడ గ్రామ లో సొంత నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో నానమ్మ వడ్డేపల్లి అన్నపూర్ణ, తాతయ్య వడ్డేపల్లి హనుమంతు, మేనత్తలు, వడ్డేపల్లి అనూష, మధుమిత, బావ, హిమాన్స్ రాయ్, తదితరులు పాల్గొని ఇసాన్ రాణా కు, ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# మాత గోవింద మాంబకు శ్రావణ మాస సారే చీర పసుపు కుంకుమ ఉత్సవాలు

**హాజరుకానున్న మాజీ మంత్రి గాలి కరుణాకర్ రెడ్డి దంపతులు**

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**





గోవింద మాంబా సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠంలో శ్రావణ మాసం సందర్భంగా అమ్మ వారి సారే, చీర, పసుపు, కుంకుమ కార్యక్రమంశ్రీ బ్రహ్మణి సేవా సంస్థ కడప ఆధ్వర్యంలో గత సంవత్సరం తరహాలోనే ఈ సంవత్సరం కూడా చేస్తున్నట్టు అధ్యక్షురాలు శ్రీమతి అంకిరెడ్డిపల్లె రమాదేవి గారు పత్రికా ప్రకటనలో తెలియచేసారు.ఈ ఉత్సవాలలో మఠం యొక్క ప్రముఖ శిష్యులు మాన్యశ్రీ గాలి కరుణాకర రెడ్డి గారు, మాజీ మంత్రివర్యులు , మాజీ పార్లమెంట్ సభ్యులు, కర్ణాటక , వారి సతీమణి శ్రీమతి వనజమ్మ గారు విశిష్ట అతిధులుగా హాజరవుతున్నారనీ,ఉదయం 8 గంటలకు పార్క్ వద్ద కోలాటం , భజనలతో కార్యక్రమంకు అంకురార్పణ జరుగుతుందని,శ్రీ కరుణాకర రెడ్డి , శ్రీమతి వనజమ్మ గార్ల ఆధ్వర్యంలో ఉదయం అల్పాహారం %ఒ% మధ్యాహ్నం అన్న ప్రసాద సేవ భక్తులకు శిష్యులకు జరుపుతున్నామని, ఈ మహోత్సవంలో స్వామి వారి భక్తులు , శిష్యులు విశేష సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కరుణా కటాక్షాలకు పాత్రులు కాగలరని ఈ ప్రకటనలో కోరారుమహిళా భక్తులకు అమ్మవారి పూజ గాజులు, పసుపు, కుంకుమలతో పాటుగా, జాకెట్ అమ్మవారి ప్రసాదంగా ఇస్తున్నట్టు శ్రీమతి రమాదేవి గారు చెప్పారు.

# డిపాజిట్ కోల్పోయిన ప్రజాస్వామ్యం.

## అధికార భాషా సంఘం పూర్వ సభ్యులు డా తవ్వా వెంకటయ్య



**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

పులివెందుల ఒంటిమిట్టల జడ్పిటిసి ఎన్నికల్లో ప్రజాస్వామ్యం డిపాజిట్ కోల్పోయిందని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వ సభ్యులు డా. తవ్వా వెంకటయ్య చెప్పారు.

అబ్రహం లింకన్ చెప్పినట్టుగా ప్రజల చేత ప్రజల కొరకు, ప్రజలే ఎన్నుకునేదే నిజమైనప్రజాస్వామ్యమని అందుకు భిన్నంగా పులివెందులలో ప్రజలు ఓట్లు వేయకుండానే ఎన్నికలు జరిగాయని అందులో గెలుపోటములు ప్రజాస్వామ్యానికి కొలమానమే కాదని ఈ సందర్భంగా తవ్వా వెంకటయ్య విమర్శించారు.

ప్రజలకు ఓటు వేసే స్వతంత్రాన్ని హరించి బలవంతంగా తమ మనుషుల చేత ఓట్లు వేయించుకొని అందులో గెలిచామని చెప్పుకొనే కూటమి ప్రభుత్వం నిజంగా ప్రజల మనసుల్లో ఓడిపోయినట్లేనని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. పులివెందుల ఒంటిమిట్ట జెడ్పిటిసిలు గెలవడం వల్ల కూటమి ప్రభుత్వానికి ఒరిగేది లేదు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోల్పోయేది ఏమీ లేదని ఆయన చెప్పారు.

కానీ అప్రజాస్వామ్య పద్ధతులలో ప్రజలను ఎన్ని రకాలుగా ఇబ్బంది పెట్టాలో అన్ని రకాలుగా ఇబ్బంది పెట్టి ప్రభుత్వ యంత్రాంగాన్ని తమ గుప్పిట్లోకి పెట్టుకొని ఎన్నికల్లో గెలిచిన ఈ గెలుపు గెలుపే కాద

# కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలి

**రాయచోటి, ఆగస్టు 14: ఉదయం ప్రతినిధి)**



ప్రతి విద్యార్థి కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకున్నప్పుడే ఉన్నతమైన ఉద్యోగాలు లభిస్తాయని ప్రముఖ కార్పొరేట్ ట్రైనర్ జావిద్ ఖాన్ సూచించారు గురువారంఅన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ విద్యార్థినీ విద్యార్థుల కోసం కమ్యూనికేషన్ మరియు సాఫ్ట్ స్కిల్స్ అంశాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కార్పొరేట్ ట్రైనర్ జావిద్ ఖాన్ ప్రధాన రిసోర్స్ పర్సన్గా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో జావిద్ ఖాన్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రధానమైన ప్రపంచంలో ప్రతి విద్యార్థి తన జీవిత లక్ష్యం స్పష్టంగా నిర్ణయించుకోవాలని సూచించారు. ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి అంకితభావం, కృషి, పట్టుదల, ధనాత్మక ఆలోచన, అలాగే ఒత్తిడిని జయించే నైపుణ్యం అవసరమని పేర్కొన్నారు. మంచి నడవడికతో, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందడుగు వేస్తే ఎవరైనా తమ కలలను సాకారం చేసుకోవచ్చని తెలిపారు. టైమ్ మేనేజ్మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్ ఉద్యోగ అన్వేషణలో కీలక పాత్ర పోషిస్తాయని, భావవ్యక్తీకరణ నైపుణ్యం ద్వారా విషయాన్ని ఎదురుగా ఉన్న వారికి సంక్షిప్తంగా, స్పష్టంగా వివరించగలగడం విజయానికి మార్గం చూపుతుందని చెప్పారు. ఆత్మన్యూనతా భావాన్ని తొలగించుకోవడం మరియు నిరంతర అభ్యాసం ద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్ను అభివృద్ధి చేసుకోవడం అవసరమని సూచించారు. అదేవిధంగా, ఇంటర్వ్యూ స్కిల్స్, తరచుగా అడిగే ప్రశ్నలు, వాటి సమర్థవంతమైన సమాధానాలపై విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో ఇంజనీరింగ్ మరియు పాలిటెక్నిక్ విద్యార్థులకు మోటివేషన్, కమ్యూనికేషన్ స్కిల్, అంకగణిత మరియు రీజనింగ్ అంశాలపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామన్నారు. కళాశాల డిజిటల్ లైబ్రరీ సౌకర్యాన్ని పూర్తిగా ఉపయోగించుకొని ఉద్యోగ అవకాశాలను

పెంపొందించుకోవాలని, ఉన్నత స్థానాలను అందుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో, అంకితభావంతో చదువుకుని లక్ష్యాన్ని చేరుకోవాలని, కళాశాలలో నిర్వహించే ప్రతి అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకట రమణ, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. కార్పొరేట్ ట్రైనర్ను సన్మానిస్తున్న ఇంజనీరింగ్ అధ్యాపక బృందం

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి.

**ఉదయం న్యూస్ వనపర్తి**



MLA మేఘారెడ్డి ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అధికారులకు సూచిం చారుగు రువారం పెద్దమందడి మండలం మోజర్ల గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఆయన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారుకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యాభివృద్ధికి పాటుపడిందని ఇందులో భాగంగానే వసతి గృహాల్లో, గురుకులాల్లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఉద్దేశంతో 40% మెస్ చార్జీలను పెంచి ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారుప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థులకు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనాన్ని నాణ్యవంతంగా అందించాలనీ ప్రధానోపాధ్యాయుడు యుగంధర్ ను ఆదేశించారుఅనంతరం విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజననికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారుకార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, జిల్లా మహిళాసమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, మాజీ

ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ %zptc% వెంకటస్వామి, మాజీ ఎంపిటిసి సత్యారెడ్డి, సాయిచరణ్ రెడ్డి, తిరుపతిరెడ్డి, బాబూరెడ్డి, వెంకట్రామిరెడ్డి, టైలర్ రవి, గట్టు యాదవ్, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ( నేడే గురువారం)భారీ వర్షాల నేద్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని

# వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి...

**ఉదయం న్యూస్ వనపర్తి**



భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ప్రజలందరూ అవసరమైతే తప్ప ఇండ్ల నుండి బయటికి రావద్దని విజ్ఞప్తి....

ఇంటికి/ పనికి వెళ్లే తొందరలో వరద ప్రవాహాలను దాటే ప్రయత్నం చేసి మీ విలువైన ప్రాణాలు కోలుకోవద్దని విజ్ఞప్తి....

పాడుబడినలేకకూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లలో ఉండేవారు దయచేసి సురక్షిత ప్రదేశానికి వెళ్ళవలసిందిగ విజ్ఞప్తి....

కరెంట్ ట్రాన్స్ఫర్లు. తీగలకు దూరంగా ఉండగలరు తడి చేతులతో కరెంటు సరఫరా అయ్యే వస్తువులను ముట్టవద్దు. కరెంట్ పోల్స్. లైన్స్ ప్రమాదకరంగా ఉంటే వెంటనే లోకల్ అధికారులకు తెలియజేయండి. వివరాలకు సమాచారం అందించే ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్08545-220351,233525

.

# యుద్ధానికి వెళ్తున్నారా వాహనాలకు ఆ రంగులేంటి?

## మరోసారి హైడ్రా పై తెలంగాణ హైకోర్టు సీరియస్.!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




రంగారెడ్డి జిల్లా ఖానామెట్ గ్రామంలో తన 1.07 ఎకరాల భూమి విషయంలో హైడ్రా చట్ట విరుద్ధంగా జోక్యం చేసుకుంటుందని హైకోర్టును ఆశ్రయించిన వెంకటేశ్వర రావు అనే వ్యక్తి.

ఈ పిటిషన్ విచారిస్తూ హైడ్రాపై తీవ్రంగా మండిపడ్డ హైకోర్టు, ఏదో యుద్ధానికి వెళ్తున్నట్టు వాహనాలకు ఆర్మీ రంగులేంటని, చెరువులకు ఎఫ్‌టీఎల్ నిర్ధారించకుండా కూల్చివేతలు చేయడమేంటని అసహనం వ్యక్తం చేసిన హైకోర్టు..

ప్రభుత్వ భూముల రక్షణ పేరిట హైడ్రా ఎందుకు దూకుడుగా వ్యవహరిస్తుందని,హడావిడి నిర్ణయాలతో ప్రజలను ఎందుకు ఇబ్బంది పెడుతుందని నిలదీసిన హైకోర్టు జస్టిస్ బి.విజయసేన్ రెడ్డి.ప్రైవేటు భూముల జోలికి ఎందుకు వెళ్తున్నారని,స్టే ఇవ్వని చెరువుల పరిధిలో వరదలు నివారించడానికి ఏమైనా చర్యలు తీసుకున్నారా అని ప్రశ్నించిన హైకోర్టు ధర్మాసనం.

హైకోర్టు అంటే ఏంటో తెలిసి కూడా రంగనాథ్ ఇలా ప్రవర్తించడం సరికాదని పేర్కొన్న హైకోర్టు.

# ఫాస్ట్ ట్యాగ్ ఏడాది పాస్ కావాలా : ఫోన్ లో ఈజీగా ఇలా అప్లయ్ చేసుకోవచ్చు..

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఆగస్టు 15 నుండి ఫాస్ట్ ట్యాగ్ ఏడాది పాస్ ప్రారంభించనుంది. దింతో ఇక జాతీయ రహదారులపై ప్రయాణాలు మరింత సౌకర్యంగా మారుతాయి. ఈ పాస్ తో ప్రతిసారి ఫాస్ట్ ట్యాగ్ రీఛార్జ్లు లేదా పదేపదే టోల్ చార్జీలు కట్టాల్సిన అవసరం ఉండదు. అలాగే జాతీయ రహదారులపై సాఫీగా ప్రయాణించొచ్చు.

**ఫాస్ట్ ట్యాగ్ ఏడాది పాస్ :**

ఫాస్ట్ ట్యాగ్ ఏడాది పాస్ అనేది భారత ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన టోల్ పాస్, ఈ పాస్ ఎక్కువగా హైవే పై ప్రయాణించే వారికి ప్రయాణ సమయంలో ఇబ్బంది లేకుండా చేస్తుంది. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభించిన ఈ పాస్ కార్లు, జీపులు, వ్యాన్లు వంటి ప్రైవేట్/సొంత వాహనాలు 200 వరకు టోల్ క్రాసింగ్‌లు లేదా ఒక ఏడాదికి మొత్తంగా రూ. 3,000 ఒకేసారి కట్టాల్సి ఉంటుంది. అంటే ఏడాదికి రూ.3,000తో 200 సార్లు టోల్ గేట్స్ వద్ద ఫ్రీగా దాటొచ్చు. ఈ పాస్ టోల్ గేట్స్ దగ్గర క్యూలో ఉండడం, ట్రాఫిక్ రద్దీ, ప్రయాణికుల టైం వేస్ట్ కాకుండా ఉండడానికి రూపొందించారు. అయితే ఇప్పటికే ఫాస్ట్‌ట్యాగ్ ఉన్నవారు కొత్త ఫాస్ట్‌ట్యాగ్ కొనాల్సిన అవసరం లేదని రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

**ఫాస్టాగ్ ఏడాది పాస్ ఎలా పనిచేస్తుంది:**

ఈ ఫాస్ట్ ట్యాగ్ ఏడాది పాస్ నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా నిర్వహించే జాతీయ రహదారులు ఇంకా జాతీయ ఎక్స్‌ప్రెస్‌వేలు లోని అన్ని టోల్ ప్లాజాలలో పనిచేస్తుంది. రాష్ట్ర రహదారులు లేదా మున్సిపల్ టోల్ రోడ్లపై కూడా మీ ఫాస్టాగ్ పనిచేస్తుంది అలాగే టోల్ ఛార్జీలు ఎప్పటిలాగే వర్తిస్తాయి. పాస్ వాలిడిటీ అయిపోయే వరకు ఏదైనా జాతీయ రహదారి లేదా ఎక్స్‌ప్రెస్‌వేపై ఇబ్బందులు లేకుండా ప్రయాణించొచ్చు. వాలిడిటీ ముగిసిన తర్వాత ప్రస్తుత ఫాస్ట్‌ట్యాగ్ సిస్టంలాగే రీఛార్జ్ చేసుకోవచ్చు. ఒక ఏడాదిలోపు 200-ట్రిప్‌లు దాటితే పాస్‌ను మళ్ళీ రీఛార్జ్ చేసుకోవాల్సి ఉంటుంది.

**ఫాస్ట్ ట్యాగ్ ఏడాది పాస్ ఎలా తీసుకోవాలి :**

ఫాస్టాగ్ ఏడాది పాస్ అనేది డిజిటల్ గా తీసుకోవచ్చు. దీని కోసం ఆన్‌లైన్‌లో ఎలా రిజిస్టర్ చేసుకోవాలంటే మొదట రాజమార్గ్ యాత్ర యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి లేదా నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అఫీషియల్ వెబ్‌సైట్ ఓపెన్ చేయండి. ఇప్పుడు మీ వాహన రిజిస్ట్రేషన్ నంబర్ వివరాలను ఎంటర్ చేయండి. మీ ప్రస్తుత ఫాస్టాగ్ యాక్టివ్‌గా, వాలిడిటీ ఉండేలా అలాగే బ్లాక్‌లిస్ట్ లేకుండా చూసుకోవాలి. ఇప్పుడు రూ. 3,000 ఛార్జ్ ఆన్‌లైన్ ద్వారా చెల్లించండి. చెల్లించిన తర్వాత, మీ ఏడాది పాస్ మీ ప్రస్తుత ఫాస్టాగ్ కి లింక్ అవుతుంది.

# నూతన చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన మారుతి కుమార్ మైదుకూరు




**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

మైదుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రిసభ్య కమిటీ నూతన చైర్మన్గా పాశం మారుతీ కుమార్ తో పాటు సభ్యులుగా బాధ్యతలు స్వీకరించారు. వారిచేత సీఈవో భాస్కర్ బాధ్యతలు తీసుకుంటున్నట్టు సంతకాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు రాష్ట్ర రైతు సంఘము ఉపాధ్యక్షులు ధనపాల్ జగన్ కూటమి నాయకులు హాజరై అభినందనలు తెలిపారు. అలాగే రైతులకు మెరుగైన సేవలు అందించాలంటూ త్రిసభ్య కమిటీని వారు కోరారు. ఈ సందర్భంగా సొసైటీ నూతన చైర్మన్ మారుతీ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన స్థానిక ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు ధన్యవాదాలు తెలిపారు. ముందుగా చైర్మన్ మారుతీని పలువురు నాయకులు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

# పెబ్బేరు పట్టణం లో పలు వివాహాలకు హాజరైన మాజీ మంత్రి.

**ఉదయం న్యూస్ వనపర్తి**



పెబ్బేరు పట్టణం వల్లపు రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన, వార్ల కళావతి , వెంకట్ రెడ్డి గార్ల కుమార్తె జోత్న , జీవన్ రెడ్డి వివాహానికి హాజరైన సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. బీచుపల్లి లోని చందూరు నాగప్ప నాయుడు మోరియల్ ఫంక్షన్ హాల్ లో జరిగిన తంగిరాల లక్ష్మి , శంకరయ్య కుమారుడు రేవంత్ కుమార్ శర్మ , గాయత్రీ ల వివాహానికి హాజరైన మాజీ మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మంత్రి వెంట పట్టణ పార్టీ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు వనం రాములు,సత్యారెడ్డి , విశ్వ రూపం,సాయి వడ్డే ఈశ్వర్, వేణు మజీద్ హరి శంకర్ నాయుడు శాంతన్న, వడ్డే రమేష్, నాగిరెడ్డి ,పాత పల్లె గోవిందు,నరేష్,మూర్తి, అఖిల్, వేణు, సురేష్, భగవంతు, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు కూలిన భారీ వృక్షం - రాకపోకలకు అంతరాయం



**కారంపూడి, ఉదయం న్యూస్, ఆగస్టు 14 :**

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కారంపూడి పట్టణం లోని మాచర్ల రోడ్డులో గురువారం ఉదయం భారీ వృక్షం కూలిపోయింది. అదృష్టవశాత్తూ ఆ సమయంలో రోడ్డుపై ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనతో రోడ్డుపై ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది . భారీ వర్షాల సమయంలో చెట్ల కింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఇప్పటికే అక్కడికి రెవెన్యూ సిబ్బంది చేరుకొని ఆవృక్షాన్ని తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ శాఖ అధికారులు ఇప్పటికే పలు సార్లు సూచించారు.

# సోషల్ మీడియా ద్వారా పరిచయం తాత్కాలికమే జర జాగ్రత్త

**మైదుకూరు బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



సోషల్ మీడియా ద్వారా పరిచయమయ్యే వ్యక్తుల పట్ల జర జాగ్రత్తగా ఉండాలని అలాంటి పరిచయాలు కేవలం తాత్కాలికమేనని మైదుకూరు అర్బన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే రమణ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మైదుకూరు పట్టణంలోని ఎస్వీ డిగ్రీ కాలేజ్ నందు విద్యార్థినులతో సర్కిల్ ఇన్స్పెక్టర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ మొదటగా వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయోమోనని విద్యార్థినిలను అడిగి తెలుసుకొన్నారు. అలాగే సోషల్ మీడియా ద్వారా పరిచయమయ్యే వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని అలాంటి పరిచయాలు కేవలం తాత్కాలికం అని విద్యార్థినిలకు తెలపడం జరిగినది. అలాగే మీ పట్ల ఎవరైనా ఎప్పుడైనా ఎక్కడైనా అనుమానంగా గాని అసభ్యకరంగా గాని ప్రవర్తిస్తున్నట్లు మీ కనిపిస్తే తక్షణమే పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. అటువంటి వ్యక్తులు అనుమానాస్పదంగా మీకు ఎక్కడ కనిపించినా కూడా మాకు తెలియజేయాలని ఆయన పేర్కొన్నారు. అటువంటి వారిపట్ల తీవ్రమైనటువంటి చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండే విధంగా తగు చర్యలు తీసుకుంటామని సర్కిల్ ఇన్స్పెక్టర్ కే రమణ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం తో పాటు పోలీసు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## 5 రోజుల్లోనే రూ.140 కోట్ల ఆదాయం

### టీఎస్ఆర్టీసీ సరికొత్త రికార్డు...

తెలంగాణ: ఆర్టీసీ అరుదైన రికార్డ్ క్రియేట్ చేసింది. కేవలం ఐదు రోజుల వ్యవధిలోనే సుమారు రూ.140 కోట్ల ఆదాయం ఆర్జించింది. రాఖీ పండుగ, వరుసగా 3 రోజులు సెలవులు రావడం ఆర్టీసీకి కలిసి వచ్చింది. మహిళలకు ఉచిత ప్రయాణం ఉండటం వల్ల బస్సుల్లో రద్దీ పెరిగింది. అందుకు తగ్గట్టుగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు వేసింది. సిబ్బందికి సెలవులు రద్దు చేసింది. అలానే ప్రత్యేక బస్సుల్లో టికెట్ ధర మీద 50 శాతం పెంచింది. అందుకే ఆర్టీసీకి ఇంత భారీగా ఆదాయం వచ్చింది.

టీఎస్ఆర్టీసీ అరుదైన రికార్డ్ క్రియేట్ చేసింది. కేవలం 5 రోజుల వ్యవధిలోనే 140 కోట్ల రూపాయల ఆదాయం ఆర్జించింది. మరి ఆర్టీసీ ఇంత భారీ ఆదాయం పొందడానికి కారణం ఎంటంటే రాఖీ పౌర్ణమి. అవును రాఖీ పండుగతో పాటుగా గత వారం వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో.. చాలా మంది సొంతూళ్లకు పయనం అయ్యారు. పండగ రద్దీని దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ ప్రత్యేక బస్సులు కూడా నడిపింది. దీంతో పాటుగా ఈ ప్రత్యేక బస్సుల్లో టికెట్ ధర మీద 50 శాతం పెంచింది. దీంతో 5 రోజుల వ్యవధిలోనే ఆర్టీసీ.. రూ.140 కోట్ల ఆదాయం పొందింది.

రాఖీ పౌర్ణమి, అలానే వరుస సెలవులను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ ప్రత్యేకంగా బస్సులు నడపింది. దీని వల్ల భారీ ఆదాయం సాధ్యమైంది. ప్రస్తుతం తెలంగాణలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం అందుబాటులో ఉండటంతో బస్సుల్లో రద్దీ పెరిగింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని పండుగల వేళ ఆర్టీసీ అదనపు బస్సులు వేసింది. సిబ్బంది సెలవులు రద్దు చేసి అందరూ పనిచేసేలా చూసింది. దీంతో భారీ ఆదాయం ఆర్జించింది. వాస్తవానికి ఆర్టీసీ ఒక్క రోజు ఆదాయం 9-11 కోట్ల రూపాయల వరకు ఉంటుంది. పండుగల వేళ 15 కోట్ల రూపాయల వరకు ఉంటుంది. కానీ ఈసారి రాఖీ సందర్భంగా ఇది రోజుకు 27 కోట్ల రూపాయలకు పైగా ఆర్జించింది.

రాఖీ పౌర్ణమి సందర్భంగా టీఎస్ఆర్టీసీ గురువారం నుండి సోమవారం వరకు ఐదు రోజుల్లోనే రూ.140 కోట్లు ఆర్జించింది. ఈ ఐదు రోజుల్లో ఆర్టీసీ సిబ్బంది సెలవులు కూడా తీసుకోకుండా అవిశ్రాంతంగా పనిచేసి 3.07 కోట్ల మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చారు. అన్ని బస్సులు కలిపి ఏకంగా 2.10 కోట్ల కిలోమీటర్లు తిరిగాయి. ఒక్కో బస్సులో యావరేజ్‌గా 110 శాతం ఆక్యుపెన్సీ రేషియో నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఇక గత సంవత్సరం రాఖీ పౌర్ణమితో పోలిస్తే ఈ ఏడాది రాఖీకి దాదాపు రూ.40 కోట్లు ఎక్కువ ఆదాయం వచ్చిందని ఆర్టీసీ తెలిపింది.

రాఖీ సందర్భంగా ఈ 5 రోజుల్లో కండక్టర్లు జారీ చేసిన 3.07 కోట్ల టికెట్లలో.. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించే జీరో టికెట్లే 2.09 కోట్లు ఉన్నాయి. వీటి విలువ రూ.76 కోట్లు. ఈ డబ్బును ప్రభుత్వం ఆర్టీసీకి తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. రాఖీ పౌర్ణమి నాడు అనగా శనివారం నాడు ఆర్టీసీ బస్సుల్లో సుమారు 66.40 లక్షల మంది ప్రయాణించారు. దీని వల్ల సంస్థకు రూ.33.40 కోట్ల ఆదాయం వచ్చింది.

సోమవారం నాడు చాలా మంది ఊర్ల నుంచి తిరిగు పయనం అయ్యారు. దీంతో ఆ ఒక్క రోజే 68.45 లక్షల మంది ప్రయాణించగా రూ.32.61 కోట్ల ఆదాయం వచ్చింది. అదే గత ఏడాది చూసుకుంటే రాఖీ పౌర్ణమి రోజున 62.86 లక్షల మంది ప్రయాణించగా.. ఆర్టీసీకి టికెట్ల మీద రూ.31.86 కోట్ల ఆదాయం వచ్చింది.

## 10 ట్రైన్లు ఐదు రోజులు రద్దు..

తెలంగాణ: దక్షిణ మధ్య రైల్వే అధికారులు పాపట్‌పల్లి - డోర్నకల్ మధ్య రైల్వే లైన్ పనుల కారణంగా ఆగస్టు 14 నుంచి 18 వరకు పలు రైళ్లను రద్దు చేశారు, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫారాల పునరుద్ధరణ పనులు పూర్తవడంతో సెప్టెంబర్ 7 నుంచి ఏడు ఎక్స్‌ప్రెస్ రైళ్లు తిరిగి సికింద్రాబాద్ నుంచే నడుస్తాయి. ఈ మార్పుల వల్ల ప్రయాణికులకు కొంత అసౌకర్యం కలగనుంది. ట్రైన్ ప్రయాణికులకు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు అలర్ట్ జారీ చేశారు. పాపట్‌పల్లి - డోర్నకల్ బైపాస్ మధ్య మూడో రైల్వే లైన్ నిర్మాణ పనుల కారణంగా ఈ మార్గంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలగనుందని చెప్పారు. ఆగస్టు 14 నుంచి 18 వరకు ఐదు రోజుల పాటు పలు రైళ్లను రద్దు చేయడంతో పాటు, మరికొన్ని రైళ్లను దారి మళ్లించినట్లు వెల్లడించారు. దీనివల్ల ప్రయాణికులకు అసౌకర్యం తప్పదన్నారు. దక్షిణ మధ్య రైల్వే విడుదల చేసిన వివరాల ప్రకారం మొత్తం 10 రైళ్లను పూర్తిగా రద్దు చేశారు.

**రద్దయిన రైళ్లు (ఆగస్టు 14 నుండి 18 వరకు)**
**కాజీపేట - డోర్నకల్ (67765/67766)**
**డోర్నకల్ - విజయవాడ (67767/67768)**
**విజయవాడ - భద్రాచలం రోడ్ (67215/67216)**
**గుంటూరు - సికింద్రాబాద్ (12705/12706)**
**విజయవాడ - సికింద్రాబాద్ (12713/12714)**

పైన పేర్కొన్న రైళ్లతో పాటు, మరో 26 రైళ్లను ఒకటి లేదా రెండు రోజుల పాటు రద్దు చేశారు. అలాగే, తొమ్మిది రైళ్లను వాటి సాధారణ మార్గం కాకుండా వేరే దారిలో మళ్లించను న్నారు. మూడు రైళ్లు ఆలస్యంగా బయలుదేరతాయి. రెండు రైళ్లను పాక్షికంగా రద్దు చేశారు, అంటే అవి కొన్ని స్టేషన్ల మధ్య మాత్రమే నడుస్తాయి. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లోప్లాట్‌ఫారాల పునరుద్ధరణ పనులు పూర్తవడంతో.. గత ఏప్రిల్ నుంచి దారి మళ్లించిన ఏడు ఎక్స్‌ప్రెస్ రైళ్లను తిరిగి సికింద్రాబాద్ నుంచే నడపాలని దక్షిణ మధ్య రైల్వే నిర్ణయించింది. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ఈ రైళ్లు పాత మార్గంలోనే ప్రయాణించనున్నాయి. జన్మభూమి ఎక్స్‌ప్రెస్, శాతవాహన ఎక్స్‌ప్రెస్, ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్, హదాప్సర్ ఎక్స్‌ప్రెస్, షిర్డీ వీక్లీ ఎక్స్‌ప్రెస్ (మచిలీపట్నం వయా), షిర్డీ వీక్లీ ఎక్స్‌ప్రెస్ (కాకినాడ వయా), వాస్కోడగామా ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఇప్పటివరకు చర్లపల్లి, అమ్ముగూడ, సనత్‌నగర్ మీదుగా నడిచాయి. ఇప్పుడు తిరిగి సికింద్రాబాద్, బేగంపేట్ స్టేషన్ల మీదుగా ప్రయాణించనున్నాయి.

# అతడి మతిమరుపుతో 100 కేజీల బంగారం సేఫ్

### చందానగర్ 'ఖజానా' చోరీ కేసు..

హైదరాబాద్: చందానగర్‌లో ఖజానా జ్యువెలరీ షోరూంలో మంగళవారం పట్టపగలే తుపాకీలతో చొరబడిన ఆరుగురు దుండగులు బీభత్సం సృష్టించారు. ఒక ఉద్యోగిపై కాల్పులు జరిపి 10 కిలోల వెండి, 1 గ్రామ్ గోల్డ్ ఆభరణాలను దొంగిలించి పరారయ్యారు. అయితే దుకాణం మేనేజర్ లాకర్ తాళం ఇంటి వద్ద మరిచిపోవడంతో 100 కిలోల బంగారం, కోట్ల విలువైన వజ్రాలు చోరీ కాలేదు. ఈ ఘటనపై పోలీసులు 10 ప్రత్యేక బృందాలతో దర్యాప్తు వేగవంతం చేశారు.

హైదరాబాద్ శివారు చందానగర్‌లో ఉన్న ఖజానా జ్యువెలరీ షోరూంలో మంగళవారం ఉదయం చోరీ జరిగిన సంగతి తెలిసిందే. తుపాకులతో చొరబడిన ఆరుగురు దుండగులు బీభత్సం సృష్టించారు. 10 కేజీల వెండి ఆభరణాలు, 1గ్రామ్ గోల్డ్ ఆభరణాలను దొంగిలించుకుని దుండగులు పారిపోయారు. ఒక ఉద్యోగిపై కాల్పులు జరిపి గాయపరిచారు. దొంగల్ని పట్టుకునేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. 10 ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు.

మేనేజర్ మతిమరపుతో తప్పిన భారీ చోరీ

కాగా, మేనేజర్ మతిమరుపు దాదాపు 100 కిలోల బంగారం, కోట్లాది రూపాయల విలువైన వజ్రాలు దోపిడీకి గురికాకుండా కాపాడింది. పోలీసులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. జ్యువెలరీ దుకాణాన్ని సిబ్బంది ఉదయం 10 గంటలకు తెరిచారు. అనంతరం మేనేజర్ అంజిరెడ్డి, ఫస్ట్ ఫ్లోర్‌లోని లాకర్ నుంచి బంగారు ఆభరణాలు, విలువైన వజ్రాలను బయటికి తీసి డిస్‌ప్లేలో ఉంచాల్సి ఉంది. అయితే.. లాకర్ తాళం ఇంటి వద్ద మరిచిపోవడంతో ఆయన దానిని తెచ్చేందుకు ఇంటికి వెళ్లారు. అదే సమయంలో.. దుకాణం బయట కాపు కాస్తున్న దుండగులు, భద్రతా సిబ్బంది లేకపోవడాన్ని గమనించి దుకాణంలోకి చొరబడ్డారు.

లోపలికి ప్రవేశించిన ఆరుగురు దుండగులలో ముగ్గురు తుపాకులతో సిబ్బందిని బెదిరించారు.




లాకర్ తాళం ఇవ్వమని డిప్యూటీ మేనేజర్ సతీష్‌పై తుపాకీ గురిపెట్టారు. మేనేజర్ లేడని చెప్పినప్పటికీ.. నమ్మని దుండగులు గాలిలోకి ఒక రౌండ్ కాల్పులు జరిపారు. అనంతరం సతీష్‌ను మొదటి అంతస్తులోకి తీసుకెళ్లి బెదిరించారు. లాకర్ తాళం మేనేజర్ వద్ద ఉందని చెప్పడంతో.. కోపంతో సతీష్ కాలిపై కాల్పులు జరిపి గాయపరిచారు. ఆ సమయంలో దుకాణంలో మొత్తం 34 మంది సిబ్బంది ఉన్నారు. కాల్పుల శబ్దంతో భయపడిన సిబ్బంది తలో చోట దాక్కున్నారు.

లాకర్ తాళం దొరకకపోవడ ంతో దుండగులు డిస్‌ప్లేలో ఉన్న ఆభరణాలను చోరీ చేశారు. దాదాపు 10 కిలోల వెండి వస్తువులను, 1 గ్రామ్ గోల్డ్ ఆభరణాలను తీసుకుని పారిపోయారు. దుకాణంలో సుమారు 300 కిలోల వెండి ఉన్నప్పటికీ.. బంగారంగా భావించి వాటిలో కొన్నింటిని మాత్రమే ఎత్తుకెళ్లారు. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సిబ్బందిని కాల్పులు జరిపిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి.

## చైతన్యపురి మెట్రో స్టేషన్‌కు జప్తు నోటీసు..

చైతన్యపురి: మెట్రో స్టేషన్ వద్ద విద్యుత్ శాఖ అధికారులు అంటించిన జప్తు నోటీసు ప్రయాణికులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. అయితే దీనికి, మెట్రో స్టేషన్‌కు ఎలాంటి సంబంధం లేదు. గతంలో మెట్రో పనుల కోసం థేల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీకి ఈ నోటీసు వర్తిస్తుంది. కంపెనీకి సంబంధించి మెట్రో పనుల కోసం తీసుకున్న విద్యుత్ కనెక్షన్‌కు సంబంధించి రూ.31,829 బకాయిలు ఉన్నాయని నోటీసులో పేర్కొన్నారు. అయితే కంపెనీ అడ్రెస్ తెలియకపోవడంతో.. జప్తు నోటీసును మెట్రో స్టేషన్ వద్ద అంటించడం ఆసక్తికరంగా మారింది.

మెట్రోలో ప్రయాణం చేసే ప్రయాణికులు చైతన్యపురి మెట్రో స్టేషన్ వద్ద అంటించిన జప్తు నోటీసు చూసి ఆశ్చర్యపోతున్నారు. మెట్రో స్టేషన్ వద్ద జప్తు నోటీసు ఏంటి.. ఇది స్టేషన్‌కు సంబంధించినదేనా.. లేక వేరే కంపెనీదా.. అసలు ఎందుకు ఇక్కడ అంటించారు.. జప్తు నోటీసు అంటించారంటే.. కొంపదీసి మెట్రో స్టేషన్‌ను జప్తు చేస్తారా ఏంటి అంటూ ప్రయాణికులు చర్చించుకుంటున్నారు. అయితే మరి నోటీసులు ఎవరు అంటించారు..

విద్యుత్ శాఖ అధికారులు చేసిన పనితో చైతన్య



పురి మెట్రో స్టేషన్ గురించి ప్రయాణికుల మధ్య ఆసక్తికర చర్చ నడుస్తోంది. ఇంతకు విద్యుత్ శాఖ అధికారులు ఏం చేశారంటే.. చైతన్యపురి మెట్రో స్టేషన్ దగ్గర వారు జప్తు నోటీసు అంటించారు. అయితే దీనితో చైతన్యపురి మెట్రో స్టేషన్‌కు ఎలాంటి సంబంధం లేదు. మెట్రో పనుల కోసం ఓ ప్రైవేటు కంపెనీ తీసుకున్న కనెక్షన్‌కు సంబంధించి రూ.31,829 బకాయిలు ఉన్నాయని ఆ నోటీసులో పేర్కొన్నారు. థేల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీ 2015లో మెట్రో పనుల కోసం ఈ కనెక్షన్ తీసుకుంది. ఆ తర్వాత ఆ కంపెనీ అక్కడి నుంచి వెళ్లిపోయింది.ఇదిలా ఉంటే విద్యుత్ శాఖ అధికారులు 2021, డిసెంబర్ నాటికి బకాయిలు కట్టని వారి నుంచి డబ్బులు వసూలు చేయడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈక్రమంలో సరూర్‌నగర్ ఆపరేషన్స్ ఏఈ మెట్రో స్టేషన్‌కు ఆ నోటీసును అంటించారు. దీని గురించి విద్యుత్ శాఖ అధికారి ఒకరు మాట్లాడుతూ.. విద్యుత్ కనెక్షన్ మెట్రో రైలు సంస్థ పేరు మీద లేదు. కానీ మెట్రో కోసం పనిచేసిన ఏజెన్సీ అయిన థేల్స్ చిరునామా, నంబరు కనుగొనడానికి అక్కడ జప్తు నోటీసు అంటించారు అని చెప్పుకొచ్చారు.

చైతన్యపురి మెట్రో స్టేషన్లో ఆ నోటీసును చూసిన ప్రయాణికుల మధ్య దాని కోసం ఆసక్తిర చర్చ మొదలైంది. మెట్రో స్టేషన్ దగ్గర జప్తు నోటీసులు చూసిన వారు.. కంపెనీ వారు బకాయిలు చెల్లించకపోతే మెట్రో స్టేషన్‌ను జప్తు చేయరు కదా అని చర్చించుకుంటున్నారు. మరి దీనిపై మెట్రో యాజమాన్యం, బకాయి ఉన్న కంపెనీ ఎలా స్పందిస్తాయో చూడాలి అంటున్నారు.

ఇదిలా ఉంటే దేశంలోని అనేక రాష్ట్రాల్లో మెట్రో 2,3వ దశ విస్తరణకు సైతం కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తోంది. కానీ తెలంగాణ మీద మాత్రం వివక్ష చూపుతోంది. హైదరాబాద్ రెండో దశ మెట్రోపై ఎన్నిసార్లు విన్నవించినా కేంద్రం స్పందించకపోవడం అనేక విమర్శలకు తావిస్తున్నది.

## రూ.600 కోట్ల కోడిగుడ్ల కుంభకోణం'

తెలంగాణ: గురుకుల పాఠశాలల్లో కోడిగుడ్ల ధరల పెంపులో తెలంగాణ ప్రభుత్వం రూ. 600 కోట్ల కుంభకోణానికి పాల్పడుతోందని బీఆర్ఎస్ నేత ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. జీవో నెం.17ను రద్దు చేయాలని, లేకపోతే కలెక్టరేట్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ నేతలకే కాంట్రాక్టులు కట్టబెట్టి చిన్న కాంట్రాక్టుల పొట్ట పొడుతున్నారని విమర్శించారు.

తెలంగాణ ప్రభుత్వంపై బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ తీవ్ర ఆరోపణలు చేశారు. గురుకులాలు, ఇతర పాఠశాలల విద్యార్థులకు అందించే కోడిగుడ్ల ధరల పెంపులో తెలంగాణ ప్రభుత్వం రూ.600 కోట్ల కుంభకోణానికి పాల్పడుతోందన్నారు. ప్రభుత్వం వెంటనే సంబంధిత జీవో నెం.17ను రద్దు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. గురుకుల విద్యార్థులకు పంపిణీ చేసే కోడిగుడ్ల ధరను కాంగ్రెస్ ప్రభుత్వం



రూ.5.50 నుంచి రూ.7కు పెంచిందని తెలిపారు. ఇది అదనపు భారాన్ని మాత్రమే కాకుండా, పెద్ద ఎత్తున అవినీతికి దారి తీస్తుందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం.17 ప్రకారం.. కేవలం రూ.3 కోట్ల టర్నోవర్ ఉన్న కాంట్రాక్టర్లకు మాత్రమే టెండర్లు దక్కేలా నిబంధనలు రూపొందించారని ఆయన విమర్శించారు. దీనివల్ల కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నేతల అనుచరులకే టెండర్లు లభిస్తాయని, ఇది వ్యవస్థీకృత అవినీతి అని అన్నారు. ఈ జీవో వల్ల సుమారు 20 వేల మంది పేద గుత్తేదార్లు రోడ్డున పడే ప్రమాదం ఉందని ప్రవీణ్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. వారి జీవనోపాధికి భద్రత లేకుండా పోతుందని, తద్వారా సామాన్య ప్రజలకు అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. జీవో నెం.17ను వెంటనే రద్దు చేసి, పారదర్శకంగా టెండర్ల ప్రక్రియను చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకపోతే బీఆర్ఎస్ పార్టీ పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు. మరో కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేశ్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రూప్-1 పరీక్షల్లో జరిగిన అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ స్పందించలేదని విమర్శించారు. పర్సంటేజీల పాలన నడుస్తోందని, నిరుద్యోగుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆడుకుంటుందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలపై దృష్టి పెట్టాలని, పరీక్షల నిర్వహణలో పారదర్శకతను పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్ణయాలపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు ఇప్పటివరకు పాలకపక్షం నుంచి స్పందన రాలేదని అన్నారు.

## కుమార్తెపై అఘాయిత్యం.. కన్న తల్లికి 20 ఏళ్లు జైలు శిక్ష

నల్గొండ: కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. తన స్వార్థం కోసం కన్న బిడ్డ జీవితాన్నే నాశనం చేయాలనుకున్న మహిళకు 20 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెల్లడించింది. అసలేం జరిగిందంటే వివాహేతర సంబంధం పెట్టుకున్న ఓ మహిళ, తన ప్రియుడితో కలిసి సొంత కూతురిపైనే అత్యాచారం చేయించింది. అంతేకాదు, ఆ బాలికను బెదిరించి వీడియోలు కూడా తీశారు. దీనిపై పోక్సో కేసు నమోదు కాగా.. తాజాగా న్యాయస్థానం నిందితురాలైన తల్లికి 20 ఏళ్ల జైలు శిక్ష విధించింది. ఈ కేసులో ఆమె ప్రియుడు శివకుమార్ పరారీలో ఉండగా, అతడిపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేశారు.

జంతువులు కూడా తమ పిల్లలను కంటికి రెప్పలా కాచుకుంటాయి. మరి విచక్షణా జ్ఞానం ఉన్న మనిషి తన బిడ్డలను ఇంకెంత జాగ్రత్తగా చూసుకోవాలి. అసలే లోకంలో దుర్మార్గుల సంఖ్య పెరుగుతోంది. ఆడపిల్లలపై అత్యాచారాలు నిత్యకృత్యమయ్యాయి. పసి పాప నుంచి పండు ముసలి దాక ఎవరిని వదలడం లేదు కామాంధులు. ఇలాంటి సమాజంలో తల్లిదండ్రులే బిడ్డకు రక్షణగా నిలవాలి. కానీ కొన్ని సందర్భాల్లో తల్లిదండ్రులే బిడ్డల పాలిట యమదూతలుగా మారుతున్నారు. వారి స్వార్థం కోసం కన్నబిడ్డల జీవితాలను



కాలరాస్తున్నారు. ఈకోవకు చెందిన ఓ కసాయి తల్లికి తాజాగా న్యాయస్థానం 20 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెల్లడించింది.

తాను వివాహేతర సంబంధం పెట్టుకోవడమే కాక.. తన బిడ్డను కూడా అతడికే ఇచ్చి పెళ్లి చేసే నీచానికి దిగ జారింది ఓ తల్లి. అందుకు అంగీకరించని కుమార్తెపై తన ప్రియుడి చేత అత్యాచారం చేయించింది. పెళ్లి వద్దన్నందుకు బిడ్డను గొడ్డును బాదినట్లు బాది.. ప్రియుడి చేత అభ్యంతరకరంగా వీడియోలు తీయించింది. రెండేళ్ల క్రితం నల్లగొండ లో ఈ దారుణం వెలుగు చూసింది. బాలిక ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఇక తాజాగా ఈ కేసులో నల్లగొండ జిల్లా న్యాయమూర్తి రోజారమణి మంగళవారం నాడు సంచలన తీర్పు వెల్లడించారు. బాలిక తల్లికి 20 ఏళ్ల జైలు శిక్షతో పాటుగా.. జరిమానా కూడా విధించారు. ఆ వివరాలు..

నల్లగొండ జిల్లా కేంద్రం లైన్‌వాడి ప్రాంతానికి చెందిన గ్యారాల శివకుమార్ అనే వ్యక్తికి పెళ్లై ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. ఈక్రమంలో అతడికి బీటీఎస్ కాలనీలో ఉంటున్న యాదమ్మ అనే మహిళతో పరిచయం ఏర్పడింది. అది కాస్త వివాహేతర బంధానికి దారి తీసింది. యాదమ్మకు 14 సంవత్సరాల కుమార్తె ఉంది. యాదమ్మతో వివాహేతర బంధం పెట్టుకున్న శివకుమార్.. ఆమె కుమార్తె మీద కూడా కన్నేశాడు.

ఈక్రమంలో శివకుమార్.. యాదమ్మ కుమార్తెను పెళ్లి చేసుకుంటానని ఆమెని ఒప్పించాడు. అయితే బాలిక అతడిని పెళ్లి చేసుకోవడానికి నిరాకరించింది. దీంతో ఆగ్రహించిన యాదమ్మ.. కన్న బిడ్డ అనే కనికరం కూడా లేకుండా చిన్నారిని చితకబాదింది. ఆపై ప్రియుడితో కలిసి కన్న బిడ్డను అభ్యంతరకర రీతిలో వీడియో తీయించింది. ఆ తర్వాత శివ కుమార్ దాని ద్వారా బాలికను బెదిరించి.. ఆమెపై అత్యాచారం చేశాడు.

## బోల్తా పడ్డ లిక్కర్ లారీ.. లక్షల విలువ చేసేవి..

సిద్దిపేట: -హనుమకొండ బుధవారం తెల్లవారుజామున ప్రమాదం చోటు చేసుకుంది. లక్షల రూపాయల విలువైన బీర్లతో వెళ్తున్న ఓ లారీ బోల్తా పడింది. సుమారు 25 లక్షల రూపాయల విలువైన బీర్లు నేలపాలైనట్లు తెలుస్తోంది. బీర్లను సంగారెడ్డి నుండి హనుమకొండకు తరలిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. డ్రైవర్ నిద్రమత్తులో ఉండటం వల్ల ప్రమాదం చోటు చేసుకున్నట్లుగా పోలీసులు అంచనా వేస్తున్నారు. ఈ ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్ సురక్షితంగా బయటపడ్డారు. పోలీసులు బీర్లు చోరీకి గురికాకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

మన దగ్గర రోడ్డు ప్రమాదాలు చాలా కామన్ అయ్యాయి. నిత్యం ఏదో చోట ప్రమాదం జరుగుతూనే ఉంటుంది. ఈ ప్రమాదాల వల్ల కొన్ని సార్లు ప్రాణ నష్టం సంభవిస్తే.. మరి కొన్ని సార్లు ఆస్తి నష్టం వాటిల్లుతుంది. ఇక కొన్ని ప్రమాదాలు జరిగినప్పుడు చోటు చేసుకునే పరిణామాలు చూస్తే.. మనుషుల్లో మానవత్వం పూర్తిగా చచ్చిపోయింది అనిపించక మానదు. కూరగాయలు, సరుకులు, మద్యం బాటిళ్ల తీసుకెళ్తున్న వాహనాలకు ప్రమాదం జరిగితే.. గాయపడ్డ వారిని కాపాడే బదులు అందినకాడికి చేత బుచ్చుకుని వెళ్లిపోదామని చూసే వారే అధికంగా ఉంటారు. తాజాగా ఈ కోవకు చెందిన ప్రమాదం ఒకటి వెలుగులోకి వచ్చింది. లక్షల రూపాయల విలువ చేసే బీర్లను తరలిస్తున్న లిక్కర్ లారీ బోల్తా పడింది. ఈప్రమాదం ఎక్కడ జరిగిందంటే. సిద్దిపేట-హనుమకొండ ప్రధాన రహదారిపై బుధవారం తెల్లవారు జామున ఒక యాక్సిడెంట్ చోటు చేసుకుంది. సుమారు 25 లక్షల రూపాయల విలువైన బీరు బాటిళ్లతో వెళ్తున్న లారీ బోల్తా పడింది. బుధవారం తెల్లవారుజామున.. కస్తూర్బా



గాంధీ ఆశ్రమ పాఠశాల దగ్గర ఈ లిక్కర్ లారీ కల్వర్టును ఢీకొట్టింది. ఈఘటనలో లారీ బోల్తా పడింది. సంగారెడ్డి నుండి హనుమకొండ డిపో-1కు బీర్లను తరలిస్తుండగా ఈ ఘటన జరిగింది. డ్రైవర్ నిద్రమత్తులో ఉండటం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు భావిస్తున్నారు.

ప్రమాదం జరిగిన లారీలో సుమారు రూ. 25 లక్షల విలువైన లిక్కర్ బాటిల్స్ ఉన్నాయని అంచనా వేస్తున్నా రు.లారీ డ్రైవర్ బాలు దాస్, క్లీనర్ నరేష్ ఇద్దరూ ఈ ప్రమాదం నుండి సురక్షితంగా బయట పడ్డారు. వారికి గాయాలు కూడా కాలేదని తెలిసింది. అయితే లారీ డ్రైవర్ బాలు దాస్ నిద్రమత్తులో డ్రైవింగ్ చేయడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు భావిస్తున్నారు. లిక్కర్ లారీ బోల్తా పడిందని తెలిస్తే.. ఇక జనాలు ఎలా ఎగబడతారో తెలిసిందే కదా. దీంతో పోలీసులు లిక్కర్ బాటిల్స్ చోరీకి గురికాకుండా చూడటం కోసం లారీ చుట్టూ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం వాటిల్లలేదు కానీ.. భారీగా ఆస్తి నష్టం సంభవించే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేస్తున్నారు. గతంలో కూడా ఇలా లిక్కర్ లారీలు బోల్తా పడ్డ సంఘటనలు వెలుగు చూశాయి. ఇక కొన్ని రోజుల క్రితం సంతూర్ సబ్బుల లారీ బోల్తా పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ప్రమాదంలో గాయపడ్డ లారీ డ్రైవర్‌ను కాపాడాల్సింది పోయి సబ్బుల కోసం జనాలు ఎగబడ్డారు.

# సెంటిమెంట్ కంటిన్యూ..



దర్శక ధీరుడు రాజమౌళి తన సినిమాల్లో హీరోల మెడలో లాకెట్లను డిజైన్ చేయించడం ఒక సెంటిమెంట్ గా భావిస్తారని తెలుస్తోంది. SSMB29' లో మహేష్ బాబు కోసం త్రిశూలం, ఢమరుకం, నంది కలిగిన లాకెట్‌ను ప్రత్యేకంగా తయారు చేయించారు. ఈ లాకెట్ పోస్టర్ విడుదలైన వెంటనే ట్రెండింగ్ అవ్వడంతో, ఒక ఈ-కామర్స్ సైట్ దీనిని విక్రయిస్తుండటం విశేషం. రాజమౌళి సెంటిమెంట్ మరో బ్లాక్ బస్టర్ విజయాన్ని అందిస్తుందని అభిమానులు భావిస్తున్నారు.

దర్శక ధీరుడు ఎస్.ఎస్ రాజమౌళి తన సినిమాల విషయంలో ఎంత పర్ఫెక్ట్ గా ఉంటారనేది ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. సినీ ఇండస్ట్రీలో అందరికీ సెంటిమెంట్స్ ఉన్నట్లే, మన జక్కన్నకి కూడా కొన్ని చిన్న చిన్న సెంటిమెంట్లు ఫాలో అవుతుంటారు. ఆయన సినిమాల్లో కొన్ని కామన్ పాయింట్స్ ఉంటాయి. మనం సరిగ్గా గమనిస్తే, హీరో పాత్రల కోసం స్పెషల్ లాకెట్స్ ని డిజైన్ చేయిస్తుంటారనే సంగతి అర్థమవుతుంది. ఇప్పుడు SSMB29" మూవీకి కూడా రాజమౌళి అదే రిపీట్ చేస్తున్నారు.

రాజమౌళి తెరకెక్కించిన 'సింహాద్రి' సినిమాలో జూనియర్ ఎన్టీఆర్ మెడలో పులిగోరుతో ఉన్న తాడు ఉంటుంది. 'సై' చిత్రంలో హీరో నితిన్ రెండు మూడు లాకెట్స్ వేసుకొని కనిపిస్తారు. ఫైట్ సీన్స్ లో ఒకరమైన లాకెట్, సాంగ్స్ లో ఇంకో విధమైన లాకెట్ ధరించి ఉంటారు. 'ఛత్రపతి' సినిమాలో ప్రభాస్ మెడలో శంఖంతో ఉన్న లాకెట్ కనిపిస్తుంది. 'విక్రమార్కుడు' సినిమాలో రవితేజ పోషించిన అత్తిలి సత్తిబాబు క్యారక్టర్ ఒక తాయిత్తు కట్టుకొని కనిపిస్తాడు. 'మగధీర' మూవీలో రామ్ చరణ్ మెడలో కూడా లాకెట్ ఉంటుంది.

'యమదొంగ'లో ఎన్టీఆర్ మెడలో ఒక రౌండ్ లాకెట్ కనిపిస్తుంది. 'మర్యాదరామన్న' చిత్రంలో సునీల్, 'ఈగ'లో నాని కూడా మెడలో ఏదో ఒక లాకెట్ తోనే కనిపిస్తారు. 'బాహుబలి' సినిమాలోనూ రాజమౌళి ఇదే పద్ధతి ఫాలో అయ్యాడు. ప్రభాస్ పోషించిన శివుడు పాత్ర మెడలో శివలింగం లాకెట్ ఉన్న దారం ఉంటుంది. SSMB29' మూవీలో రామ్ చరణ్ మెడలో ఓం అనే సింబల్ తో చేసిన లాకెట్ వేసుకుంటారు. కొమురం భీమ్ పాత్రలో తారక్ మెడలో పులిగోరుతో ఉన్న ఓ గొలుసు ఉంటుంది. అక్తర్ గా వేషధారణ మార్చుకున్న తర్వాత తాయిత్తు లాంటి లాకెట్ కనిపిస్తుంది.

రాజమౌళి ప్రస్తుతం మహేష్ బాబుతో ఓ గ్లోబ్ ట్రాటింగ్ మూవీ తెరకెక్కిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఇటీవల మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా అధికారికంగా ఈ చిత్రాన్ని ప్రకటించారు. మహేష్ లుక్ కనిపించకుండా ఓ స్పెషల్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. SSMB29' సినిమాలో జక్కన్న ఓ కొత్త లాకెట్ డిజైన్ చేయించారు. దాన్ని ఒక రుద్రాక్ష మాలకు జోడించి మహేష్ మెడలో వేశారు. ఇది సినీ ప్రియులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. మహేష్ బాబుతో ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ అడ్వెంచర్ మూవీ చేస్తున్నట్లుగా రాజమౌళి ఇది వరకే క్లారిటీ ఇచ్చారు. ఇండియన్ మైథాలజీతో లింక్ చేస్తూ సరికొత్త కథను చెప్పబోతున్నారని చాలా రోజులుగా ప్రచారం జరుగుతోంది. SSMB29' అనౌన్స్ మెంట్ పోస్టర్ లో మహేష్ బాబు మెడలో లాకెట్ చూసి, ఆయన పరమ శివుని భక్తుడిగా కనిపిస్తారేమో అనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.




# బ్రహ్మానందం ఇంట్లో చరణ్ దంపతుల సందడి..

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, భార్య ఉపాసనతో కలిసి కామెడీ కింగ్ బ్రహ్మానందం ఇంటిని సందర్శించారు. బ్రహ్మానందం చిన్న కుమారుడు డాక్టర్ సిద్ధార్థ్ దంపతులకు ఇటీవలే బిడ్డ పుట్టడంతో ఆయన మరోసారి తాత అయ్యారు. ఈ శుభ సందర్భంలో ఆదివారం మధ్యాహ్నం చరణ్, ఉపాసన వారింటికి వెళ్లి సడెన్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. కుటుంబసభ్యులను ఆప్యాయంగా పలకరిస్తూ, బ్రహ్మానందాన్ని గట్టిగా హత్తుకున్న చరణ్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అభిమానులు ఫోటోలను షేర్ చేస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

తెలుగు సినీ పరిశ్రమలో బ్రహ్మానందం అంటే ఓ చరిత్ర. కొన్ని కోట్ల మందిని నవ్వించడానికే పుట్టిన కారణజన్ముడాయన. మూడు దశాబ్దాలుగా వందల చిత్రాల్లో నటించిన బ్రహ్మానందం అత్యధిక చిత్రాల్లో నటించిన యాక్టర్‌గా ఇప్పటికే గిన్నిస్‌బుక్‌లోకి ఎక్కారు. కొందరు నటిస్తే నవ్వు పుడుతుంది. కానీ బ్రహ్మానందాన్ని చూస్తేనే ఎవరైనా నవ్వాల్సిందే. ఆయన మొహంలోనే అంతటి శక్తి పెట్టాడేమో దేవుడు అనిపించక మానదు. వయసు మీద పడటంతో ఇటీవల కాలంలో సినిమాలు తగ్గించినా అప్పుడప్పుడూ ప్రేక్షకుల్ని పలకరిస్తూనే ఉన్నారు. అంతేకాదు సినిమా ఈవెంట్లకు హాజరవుతూ ప్రేక్షకులని అలరిస్తున్నారు. తాజాగా బ్రహ్మానందం ఇంట్లో గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ సందడి చేశారు. భార్య ఉపాసన తో కలిసి ఆయన ఇంటికెళ్లిన చరణ్.. కుటుంబసభ్యులను ఆప్యాయంగా పలకరించారు. బ్రహ్మానందం చిన్న కుమారుడైన డాక్టర్ సిద్ధార్థ్ దంపతులకు ఇటీవలే బిడ్డ జన్మించడంతో బ్రహ్మానందం మరోసారి తాత అయ్యారు. ఈ నేపథ్యంలోనే ఆదివారం మధ్యాహ్నం రామ్‌చరణ్, ఉపాసన వారింటికి వెళ్లి సడెన్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆ ఫోటోల్లో బ్రహ్మానందాన్ని చరణ్ గట్టిగా హత్తుకున్న దృశ్యాలు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. సిద్ధార్థ్ వివాహం 2023, ఆగస్టులో హైదరాబాద్‌కి చెందిన ప్రముఖ డాక్టర్ పద్మజ వినయ్‌ల కుమార్తె ఐశ్వర్యతో జరిగింది. ఈ వివాహ వేడుకకు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

ఇక బ్రహ్మానందం సినీ కెరీర్ విషయానికొస్తే... జంధ్యాల డైరెక్షన్‌లో తెరకెక్కిన 'అహ నా పెళ్లంట' చిత్రంతో సినీ రంగంలో అడుగుపెట్టిన ఆయన వివిధ భాషల్లో 1200కి పైగా చిత్రాల్లో నటించినందుకు 2010లో ఆయన గిన్నిస్‌బుక్ రికార్డుల్లోకి ఎక్కారు. కళా రంగానికి ఆయన చేసిన సేవలకు గాను 2009లో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీతో సత్కరించింది. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేటు ప్రదానం చేసింది. ఇక ఆయన వివిధ సంఘాల నుంచి అందుకున్న పురస్కారాలు, అవార్డులకు లెక్కేలేదు. వాటి కోసం బ్రహ్మానందం తన ఇంట్లో ప్రత్యేకంగా ఓ గదినే కేటాయించారంటేనే అర్థం చేసుకోవచ్చు. ఇక సోషల్‌మీడియాలో బ్రహ్మానందం క్రేజ్ అంతా ఇంతా కాదు. ఒకరకంగా చెప్పాలంటే మీమర్స్ అందరూ ఆయన్ని దేవుడిగా వర్ణిస్తుంటారు. బ్రహ్మానందం కూడా వారిపై అంతే ప్రేమని చూపిస్తుంటారు.



# తెలుగు వెర్షన్‌లో సీన్స్‌కి కత్తెర




యంగ్ టైగర్ ఫ్యాన్స్ ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్న సినిమా 'వార్ 2'. జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ప్రధాన పాత్రల్లో నటించిన భారీ స్పై యాక్షన్ మూవీ ఇది. పేరుకి హిందీ సినిమా అయినప్పటికీ, తారక్ కారణంగా తెలుగులోనూ మంచి హైప్ క్రియేట్ అయింది. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ కు అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. ఆదివారం సాయంత్రం హైదరాబాద్ లో నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్ సక్సెస్ అయింది. మరో మూడు రోజుల్లో థియేటర్లలోకి వార్ సీక్వెల్ వస్తుందనగా.. ఇప్పుడు సినీ ప్రియులను నిరాశకు గురి చేసే ఓ బ్యాడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

'వార్ 2' సినిమాలో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ హీరోయిన్‌గా నటించిన సంగతి తెలిసిందే. ఆమె హృతిక్ రోషన్ కు జోడీగా కనిపించనున్నారు. వీరిద్దది మధ్య షూట్ చేసిన ఓ పాటను ఈ మధ్యనే మేకర్స్ రిలీజ్ చేశారు. ఇందులో కియారా టూ పీస్ బికినీలో రచ్చ చేసింది. కొన్ని రోజుల పాటు ఆమె ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాని షేక్ చేశాయి. పెళ్లయినా ఏమాత్రం హద్దులు లేకుండా గ్లామర్ ట్రీట్ అందించడంపై నెటిజన్లు తెగ కామెంట్లు చేశాయి. కియారా బికినీ షాట్స్ బిగ్ స్క్రీన్ మీద దుమారం రేపుతాయని అందరూ భావించారు. అయితే ఆ సీన్స్ కి సెన్సార్ కత్తెర వేసినట్లుగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది.

'వార్ 2' చిత్రానికి సెన్సార్ బోర్డ్ మూడు భాషల్లోనూ 'యూ/ఏ' సర్టిఫికెట్ ఇచ్చింది. అంటే 16 ఏళ్ల కంటే పైబడిన వారందరూ ఈ సినిమా చూడొచ్చు. అయితే 'యూ/ఏ' ఇవ్వడానికి సెన్సార్ సభ్యులు కియారా అద్వానీ నటించిన ఆ బికినీ సీన్స్‌ను తొలగించాలని సూచించారట. లేకపోతే పెద్దలకు మాత్రమే పరిమితం చేసే 'ఏ' సర్టిఫికేట్ జారీ చెయ్యాల్సి వస్తుందని చెప్పారట. దీంతో 9 సెకన్ల పాటు ఉన్న ఆ సన్నివేశాలను కట్ చేశారట. ఎలాగూ టీజర్, సాంగ్ కారణంగా ఆ సీన్స్ వైరల్ అయ్యాయి కాబట్టి.. డిలీట్చేసినా ఇబ్బందేమీ ఉండదని మేకర్స్ భావించారట. ఇందులో నిజమెంతనేది తెలియదు కానీ.. ఫ్యాన్స్ మాత్రం ఈ వార్త చదివి కాస్త నిరాశ చెందుతున్నారు.

ఇదిలా ఉంటే, 'వార్ 2' హిందీ వెర్షన్ నిడివి 2 గంటల 53 నిమిషాల 24 సెకన్లు వస్తే.. తెలుగు, తమిళ వెర్షన్స్ మాత్రం 2 గంటల 51 నిమిషాల 44 సెకన్ల రన్ టైమ్ వచ్చింది. అంటే హిందీలో కంటే 2 నిమిషాల తక్కువ లెన్త్ తో తెలుగులో విడుదల కాబోతుందన్నమాట. దీంతో సినిమాలో ఏ సన్నివేశాలను తొలగించారో అని అభిమానులు ఆలోచిస్తున్నారు. ఏదేమైనా ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ గా నిలవడం ఖాయమని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

# హిట్ కళ కనిపిస్తోంది!

మాస్ మహారాజ్ రవితేజ, శ్రీలీల జంటగా భాను భోగవరపు దర్శకత్వంలో రూపొందిన 'మాస్ జాతర' చిత్రం వినాయక చవితి సందర్భంగా ఈ నెల 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ సినిమాను సంయుక్తంగా నిర్మించారు. షూటింగ్ పూర్తిచేసుకుని ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉన్న ఆగస్టు 27న థియేటర్లలో విడుదల కానుంది. ఈ క్రమంలో మేకర్స్ సోమవారం టీజర్‌ను విడుదల చేశారు. మాస్ మహారాజ్ రవితేజ , శ్రీలీల జంటగా భాను భోగవరపు దర్శకత్వంలో తెరకెక్కిన 'మాస్ జాతర' మూవీ రిలీజ్‌కి సిద్ధమవుతోంది. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోన్న ఈ చిత్రం ఈ నెల 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే మేకర్స్ సోమవారం టీజర్‌ని వదిలారు. ఎనర్జీకి కేరాఫ్ అడ్రస్‌గా కనిపించే రవితేజ నుంచి ఫ్యాన్స్ ఏం ఆశిస్తారో అంతకుమించిన అంశాలన్నీ టీజర్‌లో కనిపిస్తున్నాయి. యాక్షన్, లవ్, ఫ్యామిలీ సెంటిమెంట్ వంటి అంశాలతో రవితేజ వింటేజ్ ఎనర్జీతో ఆడియన్స్‌కి ఫుల్ మీల్స్ పెట్టేలా కనిపిస్తున్నాడు. శ్రీలీల మరీ అమాయకంగా కనిపిస్తోంది.

బొమ్మ పక్కా రొటీన్‌గా కనిపిస్తోన్న అన్ని కమర్షియల్ అంశాలు జోడించి మేకర్స్ సేఫ్ గేమ్ ఆడినట్లు తెలుస్తోంది. టీజర్ ఆఖర్లో రాజేంద్రప్రసాద్ 'అడ్రస్ పెట్టు' అనే డైలాగ్‌తో ఫ్యాన్ వార్ అంశాన్ని జోడించారు. 'ఆయన డిపార్ట్‌మెంట్ తప్ప అన్ని డిపార్ట్‌మెంట్లలోనూ వేలు పెడుతూ ఉంటాడు' అనే డైలాగ్‌తో రవితేజ క్యారెక్టర్ ఎలా ఉండబోతుందో క్లారిటీ ఇచ్చేశారు. రవితేజ, శ్రీలీల



కాంబినేషన్లో వస్తోన్న రెండో చిత్రమిది. గతంలో వీరిద్దరు కలిసిన నటించిన 'ధమాకా' మంచి విజయం అందుకున్న సంగతి తెలిసిందే. ఇందులో లక్ష్మణ్ భేరి అనే రైల్వే పోలీస్ పాత్రలో రవితేజ కనిపించబోతున్నాడు. ఓ సీన్‌లో రవితేజ బిర్యానీ తింటోన్న విధానం 'ఖైదీ' మూవీలో కార్తిని గుర్తుకుతెస్తోంది. మొత్తానికి రవితేజ నుంచి ఆడియన్స్ ఏదైతే ఆశిస్తారో అన్ని హంగులు ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నట్లు టీజర్ చూస్తుంటే తెలుస్తోంది.

# 'కేరాఫ్ కంచరపాలెం' డైరెక్టర్ మూవీ...

'కేరాఫ్ కంచరపాలెం' ,'ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య' వంటి చిత్రాలతో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న వెంకటేశ్ మహా చాలా రోజుల గ్యాప్ తర్వాత తన కొత్త సినిమాను ప్రకటించాడు. ఆర్‌బీ అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాలో సత్యదేవ్ కథానాయకుడిగా నటించబోతుండగా.. జీఎంబీ, శ్రీచక్ర ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌లపై మహేశ్‌బాబు, అనురాగ్ రెడ్డి నిర్మించబోతున్నారు. ఈ చిత్రం ఫస్ట్ లుక్‌ని మంగళవారం విడుదల చేయనున్నారు. 'కేరాఫ్ కంచరపాలెం' 'ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య' వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు దర్శకుడు వెంకటేష్ మహా . ఇప్పుడు ఆయన టాలెంటెడ్ యాక్టర్ సత్యదేవ్‌తో ఓ ప్రాజెక్టుని ప్రకటించారు.అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రాన్ని జీఎంబీ, శ్రీచక్ర ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌లపై మహేశ్ బాబు, అనురాగ్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ సినిమా టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్‌ని మంగళవారం మధ్యాహ్నం 12 గంటల 12 నిమిషాలకు విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో భావోద్వేగ కథలు చెప్పడంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వెంకటేష్ మహా.. చాలాకాలంగా ఖాళీగా ఉన్నాడు. తాజాగా ఓ ప్రాజెక్ట్ ప్రకటించడంతో ఈసారి ఎలాంటి సబ్జెక్ట్‌తో వస్తాడోనని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.

వెంకటేష్ మహా.. తన సినిమాలతోనే కాదు కామెంట్స్‌తోనూ వార్తల్లో నిలుస్తూ ఉంటాడు. రెండేళ్ల క్రితం 'కేజీఎఫ్' సినిమా గురించి ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఆయన్ని టార్గెట్ చేస్తూ నెటిజన్లు రెచ్చిపోవడంతో చివరికి వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. 'విలువలని పక్కనబెట్టి మేం కూడా గన్ను పట్టుకుంటే బాబులాంటి సినిమాలు తీస్తాం. కానీ అలా చేయలేకపోతున్నాం. ఒక తల్లి కొడుకుని బాగుపడమని చెబుతుంది కానీ.. నీచ్ కమీన్ అవ్వు, బంగారం దోచుకో అని చెప్పదు. కానీ అలాంటి కథలతో సినిమాలు చేస్తే జనాలు ఎగేసుకెళ్లి రూ.కోట్ల రూపాయలు కలెక్షన్లు ఇస్తున్నారు. అలాంటి చెత్త సినిమాలు ఓటీటీలో రావాలి.. మాలాంటివాళ్లు తీసే సాఫ్ట్ సినిమాలు థియేటర్లలో ఆడాలి' అన్నారు. దీంతో నెటిజన్లకు చిర్రెత్తుకొచ్చింది. మీరు మంచి సినిమాలు తీస్తే చూడటానికి ప్రేక్షకులు రెడీగా ఉన్నారు. మీకు తీయడం చేతగాక.. తీసిన వాళ్ల మీద పడి ఎందుకు ఏడుస్తున్నారంటూ మండిపడ్డారు. నువ్వు తీసిందే రెండు సినిమాలు అందులో ఒకటి రీమేక్. నువ్వు కూడా సినిమాల గురించి మాట్లాడుతున్నావా? అని ఇచ్చిపడేశారు. దీంతో అప్పటినుంచి వెంకటేష్ మహా పెద్దగా కనిపించలేదు. తాజాగా సత్యదేవ్‌తో ఆయన ప్రాజెక్ట్ ప్రకటించడంతో ఈసారి ఏ సబ్జెక్ట్‌తో వస్తున్నాడోనని సినీ ప్రేక్షకులు ఆసక్తిగా గమనిస్తున్నారు. ఇక టాలెంటెడ్ యాక్టర్‌గా గుర్తింపు పొందిన సత్యదేవ్ ఇటీవలే 'కింగ్‌డమ్'లో విజయ్ దేవరకొండకి అన్నగా నటించి మెప్పించాడు. ఇటీవల హీరోగా ఆయన చేసిన సినిమాలు ఫ్లాప్ కావడంతో క్యారెక్టర్ ఆర్టిస్టుగా అయినా నటించేందుకు సత్యదేవ్ రెడీగా ఉంటున్నాడు. ఈ నేపథ్యంలోనే 'కింగ్‌డమ్'తో మంచి ఛాన్స్ అందుకున్నాడు.

# సీన్లు రీషూట్!

ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్' హారర్ ఫాంటసీ చిత్రం డిసెంబర్‌లో రిలీజ్ కానుంది. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ మొదలై చాలాకాలం అయినా ఇంకా పూర్తి కాలేదు. భారీ సెట్లు, వీఎఫ్ఎక్స్ ఉన్న ఈ చిత్రంలో వరుస రీషూట్లు జరుగుతున్నాయి. అవుట్‌పుట్ పట్ల అసంతృప్తి కారణంగా మళ్లీ మళ్లీ సన్నివేశాలు తీస్తున్నారని సమాచారం. ఇందులో సంజయ్ దత్ భారీ భూతంగా, ప్రభాస్‌తో పోరాట సన్నివేశంలో పిడికిలిలో పట్టుకునే సీన్‌పై మేకర్స్ డైలామాలో ఉన్నారట. ప్రభాస్ ఇమేజ్ దెబ్బతినకూడదని ఆ సీన్ ఉంచాలా వద్దా అనేది తేల్చుకోలేకపోతున్నట్లు తెలుస్తోంది.

'బాహుబలి', 'బాహుబలి 2' సినిమాలతో పాన్ ఇండియా హీరోగా మారిపోయాడు రెబల్ స్టార్ ప్రభాస్ . ఆయన సినిమా వస్తోందంటే తెలుగులోనే ఇండియా రేంజులో హైప్ క్రియేట్ అయిపోతుంది. ఎంతో మంది హీరోలు తన సినిమా మొత్తం కలెక్షన్లే రూ.100 కోట్లు దాటడానికి ఆపసోపాలు పడుతుంటే ప్రభాస్ తొలిరోజే రూ.200 కోట్లు ఈజీగా దాటేస్తుంటాడు. ప్రస్తుతం ప్రభాస్ నాలుగైదు సినిమాలతో బిజీగా ఉన్నాడు. మారుతి డైరెక్షన్లో ' ది రాజా సాబ్ ' చేస్తుండగా, హను రాఘవపూడి దర్శకత్వంలో 'ఫౌజీ'లో నటిస్తున్నాడు. వీటి తర్వాత సందీప్ రెడ్డి వంగాతో 'స్పిరిట్' పట్టాలెక్కనుంది. ఇంకా ఆయన చేతిలో సలార్ 2, కల్కి 2.. చిత్రాలు ఉన్నాయి. అయితే ప్రస్తుతం ప్రభాస్ ఫ్యాన్స్ కళ్లన్నీ 'ది రాజా సాబ్' మీదే ఉన్నాయి. ప్రభాస్ తన కెరీర్లోనే తొలిసారి రొమాంటిక్ హారర్ జోనర్లో నటిస్తుండటంతో దీనిపై భారీ అంచనాలున్నాయి. ఇటీవల రిలీజ్ చేసిన టీజర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ నిర్మిస్తోన్న ఈ చిత్రం డిసెంబర్ 5న రిలీజ్ కానుంది.

అన్నీ అనుకున్నట్లుగా జరిగితే ఈ చిత్రం ఇప్పటికే విడుదలయ్యేది. కానీ షూటింగ్ ఆలస్యం కావడం, ఇతర కారణాలతో వాయిదా పడుతూ డార్లింగ్ ఫ్యాన్స్ సహనాన్ని పరీక్షిస్తోంది. ఇటీవల మారుతి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇలాంటి కాన్సెప్ట్ ఇప్పటివరకు ఇండియాలో రాలేదని తెలిపాడు. అయితే స్టోరీ నెరేషన్లో మారుతి కన్ఫ్యూజ్ అవుతుండటం వల్ల షూటింగ్ ఆలస్యమవుతున్నట్లు తెలుస్తోంది. హారర్ మూవీ కావడంతో ఇందులో వీఎఫ్ఎక్స్‌కి చాలా ప్రాధాన్యత ఉంది. అయితే ఇప్పటివరకు జరిగిన షూటింగ్‌కి సంబంధించి చాలా సీన్లపై మారుతి కన్ఫ్యూజన్‌లో ఉన్నాడట. అవి ప్రేక్షకుల్ని మెప్పించడం కష్టమేనన్న ఆందోళనలో చాలావాటిని రీషూట్ చేస్తున్నాడట. దీంతో ఈ సినిమా ఇంకా ఓ కొలిక్కి రాలేనట్లుగా తెలుస్తోంది.



ముఖ్యంగా ఈ సినిమాలో ఓ సీన్‌పై డైరెక్టర్‌తో పాటు యూనిట్ మొత్తం డైలమాలో ఉందట. ఓ సీన్‌లో సంజయ్ దత్ భారీ భూతంగా, ప్రభాస్‌ని మామూలు మనిషిగా చూపించారట. ఇద్దరి మధ్య వచ్చే పోరాట సన్నివేశంలో సంజయ్ కంటే ప్రభాస్ ఆకారంలో చాలా చిన్నగా కనిపిస్తారట. అయితే భారీ క్రేజ్ ఉన్న ప్రభాస్‌ని అలా చూపిస్తే ఫ్యాన్స్ హర్ట్ అవుతారేమోనన్న అనుమానం మేకర్స్‌లో కలిగిందట. దీంతో ఆ సీన్ ఉంచాలా.. లేక వేరేలా షూట్ చేయాలా అన్న సందిగ్ధంలో పడ్డారట. అసలే ప్లాపుల్లో ఉన్న మారుతి.. ప్రభాస్ లాంటి పెద్ద హీరోతో వచ్చిన మంచి అవకాశాన్ని సరిగ్గా ఉపయోగించుకోలేకపోతున్నాడన్న విమర్శలు వస్తున్నాయి. మరి ఈ విమర్శలకి 'ది రాజా సాబ్'తో సమాధానం చెబుతాడో లేదో తెలియాలంటే రిలీజ్ వరకు ఆగాల్సిందే.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,